అనుదినం... జనస్వరం
ఆదిలాబాద్ జిల్లా
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
8 పేజీలు | బుధవారం 28 ఆగస్టు 2024 | www.navatelangana.com



అందమైన జిల్లా..వనరుల ఖిల్లా..!

- ఆదిలాబాద్ జిల్లాలో అనేక ప్రత్యేకతలు

నవతెలంగాణ- ఆదిలాబాద్
ప్రాంతీయ ప్రతినిధి

- పత్తి ఆధారిత పరిశ్రమలకు అనుకూలం
- జాతీయ రహదారి వెంట పారిశ్రామిక కారిడార్‌కు అవకాశం
- ప్రభుత్వం, పాలకులు దృష్టిసారిస్తే అభివృద్ధికి ఆస్కారం

వివరాలు 5లో...

నవతెలంగాణకు హార్ధిక శుభాకాంక్షలు

● జవహర్‌లాల్ , ఎంపీడీఓ నార్నూర్



నవతెలంగాణ-నార్నూర్

నవతెలంగాణ దినపత్రిక 9 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని 10వ వసంతంలో అడుగు పెడుతుండడంతో నవతెలంగాణ యాజమాన్యానికి శ్రేయోభిలాషులకు నా ప్రత్యేక హార్ధిక శుభాకాంక్షలు. ఒక నిబద్ధతతో వార్తను వార్తగా ప్రజల వద్దకు తీసుకెళ్లడంతో ఎన్నో ఉన్నతమైన ప్రమాణాలను నవతెలంగాణ పాటిస్తుంది. ప్రెస్ అంటేనే ఫోర్త్ ఎస్టేట్ అని మనం ఫెంచ్ రెవల్యూషన్ నుంచి చదువుకున్నాం. అప్పటి నుంచి సమాజంలో ప్రెస్ అనేది ఓ ముఖ్య భూమిక పోషిస్తోంది. నవతెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూనే తన ధర్మాన్ని పాటిస్తుంది. మానవీయ కోణంలో వార్త కథనాలను ప్రచూరిస్తారు. అధికారులతో సైతం మంచి సంబంధాలను కొన్నసాగిస్తారు. నవతెలంగాణ విజయవంతంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాను.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

● ఎంపీఓ స్వప్నశీల



నవతెలంగాణ-నార్నూర్

వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఎంపీఓ స్వప్నశీల అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రణాళిక ప్రకారం గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశా, వైద్య సిబ్బందితో కలిసి డ్రైడే కార్యక్రమాలు చేపడుతున్నాం. గ్రామాల్లో మురుగు కాలువలు చెత్త చెదారం, పరిసరాల్లో పిచ్చిమొక్కలు లేకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. సానిటేషన్‌కు సరిపడా బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉందని దోమలను నివారించడానికి లిప్ బ్యాగ్, బయోలార్వాను తెప్పించాం. ఎప్పటి కప్పుడు గ్రామాల్లో నీటి నిల్వ ఉన్న చోట మురుగు కాలువల్లో సానిటేషన్, బావుల్లో క్లోరినేషన్ చేయిస్తున్నాము. ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అపుడే వ్యాధులు దరిచేరవని అన్నారు.

ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-ఖానాపూర్



ఖానాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తమవంతు కృషి చేస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్మెన్ కావాలి సంతోష్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ ఒకటో వార్డులో ఇటీవల రూ.13లక్షలతో బస్తీ దవాఖాన ఏర్పాటు చేశామని తెలిపారు. మనఊరు మన బడి పనుల్లో భాగంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసుకుందుకు కృషి చేస్తున్నాం. అంబేద్కర్‌నగర్ శివారులో ఉన్న రెంకొని వాగు బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి. మున్సిపాలిటికి ఆదాయం చేకూరేవిధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ప్రజలు తమకు మళ్లీ అవకాశం కల్పిస్తే ఖానాపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇటీవల మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన రూ.4.80కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

ప్రజల గొంతుకగా నిలుస్తున్న నవతెలంగాణ

సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు ముండే పాండ్‌రంగ్



నవతెలంగాణ-ఇచ్చోడ

సమాజ మార్పు కోసం ప్రగతిశీల భావాలతో ముందుకు సాగుతూ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడుతూ పదో వసంతంలోకి ప్రవేశిస్తున్న నవతెలంగాణకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నిజాలను నిర్భయంగా చెబుతూ ప్రజా గొంతుగా నిలుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక ప్రజాపక్షం వహిస్తున్న పాలక ప్రభుత్వం విధానాలను నిశితంగా విమర్శిస్తూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ

పూర్తయిన సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం

● పెరగనున్న సాగు విస్తీర్ణం
● ఏటా రెండు పంటలకు నీరందే అవకాశం
● అదనంగా కడెం, గంగనాల ప్రాజెక్టులకు ఫీడింగ్



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పాత ఆనకట్టకు ఎగువన గోదావరి నదిపై చేపట్టిన సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. 24 అడుగులు, మట్టం, 1.58 టీఎంసీల స్టోరేజ్ సామర్థ్యంతో నిర్మించిన ఈ బ్యారేజీకి 55 గేట్లు అమర్చారు. గేట్లకు సంబంధించిన ఎలక్ట్రికల్ పనులు జరగాల్సి ఉంది. ప్రస్తుతం గేట్లు జనరేటర్ సహాయంతో పనిచేస్తున్నాయి. ఈసారి ఖరీఫ్ ప్రారంభంలోనే ఆయకట్టుకు బ్యారేజీ నుంచి నీరు విడుదలవుతున్నప్పటికి, అధికారికంగా సెప్టెంబర్ నెలలో ప్రారంభించనున్నట్లు సమాచారం.

రెండు పంటలు పండే అవకాశం..

సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం పూర్తయిన క్రమంలో ఖానాపూర్, కడెం రైతులకు ప్రతి ఏటా రెండు పంటలు పండే అవకాశం కలుగుతుంది. గతంలో ఎస్సారెస్పీ లీకేజీ వాటర్ ఆధారంగా నిండే పాత సదర్మాట్ ఆనకట్టకు ఇకనుంచి ఆ దుస్థితి ఉండదు. మామడ మండలం పొన్కల్ గ్రామసమీపంలో నిర్మించిన బ్యారేజీ నీరు పాత సదర్మాట్ ఆనకట్టలోకి సమృద్ధిగా వచ్చి చేరుతుంది. దీంతో ఖానాపూర్, ఉమ్మడి కడెం మండలాల గ్రామాల పరిధిలోని సుమారు 14 వేల ఎకరాలు నీటి ఎద్దడి లేకుండా, సాగు అయ్యే అవకాశం ఉంది. అలాగే జగిత్యాల జిల్లా గంగనాల మినీ ప్రాజెక్టు ఫీడింగ్ అవుతుంది. ఆ ప్రాజెక్టు కింద 5వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. అలాగే అవసరమైనప్పుడు కడెం ప్రాజెక్టు ఫీడింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. గతంలో నీటి సమస్య ఎదురైన సమయంలో గంగనాల ప్రాంత రైతులు సదర్మాట్ ఆనకట్టలోకి నీరు రాకుండా నదికి అడ్డుగా రాళ్ల కట్టలు వేసి తరలించుకుపోయే వారు. దీంతో ఖానాపూర్, గంగనాల ప్రాంత రైతుల మధ్యన సమస్య తలెత్తేది. బ్యారేజీ నిర్మాణం పూర్తయిన క్రమంలో ఇకనుంచి ఆ సమస్య తీరనుంది. సదర్మాట్, జగిత్యాల జిల్లా గంగనాల ప్రాజెక్టు రైతులకు ఇక నుంచి బ్యారేజీ ద్వారా పూర్తిస్థాయిలో సాగు నీరు అందే అవకాశం ఉంది. ప్రతి ఏటా రైతులు సాగు పనులను సమయానికి చేసుకుంటారు.



నెరవేరిన రైతుల కల..

బ్యారేజీ నిర్మాణం కోసం ఎన్నో ఏండ్ల నుంచి ఆయకట్టు రైతులు ఎదురు చూశారు. ఎన్నోసార్లు పాలకులకు మొర పెట్టుకున్నారు. రైతుల విన్నపం మేరకు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ అప్పట్లో పాత సదర్మాట్ ఆనకట్టను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులు ప్రతీ ఏటా ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులను తెలుసుకున్న ఆయన బ్యారేజీ నిర్మాణం కోసం సర్వే చేయించి రూ.317 కోట్లు నిధులు మంజూరు చేశారు. తెలంగాణ ఆవిర్భావం, కొత్త ప్రభుత్వం ఏర్పాటు, రీసర్వే తధితర కారణాల నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం జరిగింది. అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం పాత సదర్మాట్ ఆనకట్ట ప్రాంతంలో కాకుండా స్థలం మార్చి ఎగువన 7 కీలోమీటర్ల దూరంలో సర్వే చేయించి, రూ.517 కోట్లు నిధులు మంజూరు చేసింది. 2017లో అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం పూర్తి కావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

వరాలిచ్చే మహిమాన్విత మహేశ్వరుడు

● కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయం
● గుడితోనే ఊరికి గుర్తింపు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భక్తుల కోర్కెలు తీర్చే మహిమాన్వీత శివాలయంగా గుడిహత్నూర్ శివాలయం ప్రసిద్దిగాంచింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా ప్రతి ఏటా చైత్ర మాస శుక్లపక్షంలో అఖండ శివనామ స్మరణ సప్తాహం నిర్వహిస్తారు. శివనామస్మరణతో భజన, కీర్తనలు, శివ పార్వతుల కల్యాణంతో పాటు అభిశేకాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఆలయ ప్రాశస్త్యమిది ..

కాకతీయుల కాలంలో నిర్మించిన అతి పురాతన ఆలయాల్లో ఇదీ ఒకటి. పెద్దపెద్ద బండరాళ్లను పిల్లర్లుగా మలిచి, శిల్పకళ ఉట్టిపడేలా నగిషీలు చెక్కి సిమెంటు సున్నం వాడకుండా 24 రాతి స్తంభాలతో కట్టిన ఆలయ నిర్మాణశైలి ఆకర్షణీయం. గర్భగుడి ముఖద్వారంపై అబ్బుర పరిచే శిల్పకళా నైపుణ్యం ఈ ఆలయం సొంతం. ఈ ఆలయ నిర్మాణ శైలిని "హెమడం"గా పేర్కొంటున్నారు. చరిత్రకారులు. హెమండం అంటే బండ రాళ్లను పిల్లర్లుగా మలిచి చెక్కిన శిల్పాలను ఒక దానిపై ఒకటి పేర్చే విధానం..

ఏండ్లుగా వెలుగుతున్న అఖండజ్యోతి..

శివాలయంలో గర్భగుడి, స్వాగత తోరణం, వినాయకుడు, గర్భగుడిలో నల్లరాతితో శివలింగం, నాగ, నంది విగ్రహాలు గర్భగుడి ముఖద్వారం నందీ విగ్రహాలు



శిల్పకళ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తాయి. గుడి వెనుక భాగంలో కోనేరు ఉంది. గర్భగుడిలో ఉన్న అఖండజ్యోతి (కండదీపం) కొన్ని దశాబ్దాలుగా వెలుగుతూనే ఉంటోంది. భక్తుల తాకిడి పెరగడంతో ఈ పురాతన ఆలయానికి కుడి వైపు విఠలేశ్వరుడు రుక్మాయి, ఎడమవైపు దుర్గాదేవి ఆలయాలు కట్టించారు.

గుడితోనే గుడిహత్నూర్ పేరు..

కాకతీయుల పాలన అనంతరం ఆదిలాబాద్, ఉట్నూర్, సహా గుడిహత్నూర్, మహారాష్ట్రలో ఉన్న కిన్వట్ తాలూకా, అటు చంద్రపూర్ జిల్లా వరకు గోండు రాజులు పాలించారని చరిత్రకారులు చెబుతున్నారు. గుడిహత్నూర్ పరిసర ప్రాంతాల్లో సైతం గోండులు ఈ గుడి వద్దే జరిగే వారసంతకు వచ్చేవారు. దీంతో వారు ఈ ప్రాంతాన్ని గుడి హాటుం అని పిలిచేవారు. గోండి భాషలో 'హాటుం' అంటే సంత అని అర్థం. ఇలా కాలక్రమేణ గుడి హాటుం కాస్త గుడిహత్నూర్ మారింది.

ఆలయ ప్రాశస్త్యంతో పెరిగిన భక్తుల తాకిడి

పురాతన ఆలయ ప్రాశస్త్యన్ని తెలుసుకున్న భక్తులు శివపార్వతుల కల్యాణానికి ముందు నిర్వహించే రథోత్సవంలో మహారాష్ట్ర 'వార్కరీ' సాంప్రదాయం ప్రకారం మహిళలు తాళాలు మెడలో వేసుకొని భక్తితో కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలతో ముందుకుసాగుతారు. కనుల పండువగా సాగే ఈ ఉత్సవానికి చుట్టు పక్కల మండలాల ప్రజలే కాక మహారాష్ట్ర నుంచి వేల సంఖ్యలో తరలివస్తారు. కోడె మొక్కులు, బెల్లం, పొర్లుదండాల మొక్కులు, కానుక మొక్కులు చెల్లించుకుంటారు. ఇక్కడ అన్న దానం చేసేందుకు భక్తులు తీవ్రంగా పోటీ పడుతుంటారు.

ఇంద్రవెల్లి సంఘటనకు 43 ఏండ్లు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఆనాడు జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసులు తమ హక్కుల కోసం ఇంద్రవెల్లిలో శాంతియుతంగా సమావేశం జరుపుతుండగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆదివాసులు అమరులు కాగా, మరికొందరు రక్తపు మడుగులో ప్రాణాలను అరచేతిలో పట్టుకొని పుట్టకొకడు, గుట్టకొకడు వెళ్లి ప్రాణాలను రక్షించుకున్నారు. ఆ సంఘటనకు సరిగ్గా ఏప్రిల్ 20 నాటికి 43 ఏండ్లు కావస్తోంది.



ఆనాడు ఏమైందంటే..

1981 ఏప్రిల్ 20 నాడు అప్పటి రైతు కూలీ సంఘం, పోర్క దొరలు (ఇప్పటి పీపుల్స్‌వార్) ఆదివాసులు ఎదుర్కొంటున్న భూసమస్యలు, అటవీ అధికారుల వేధింపులు, పంటలకు గిట్టుబాటు ధర లేక దళారుల మోసాలు తదితర సమస్యల పరిష్కారానికి ఇంద్రవెల్లి సమీపంలోని హీరాపూర్‌లో సమావేశం నిర్వహించారు. ఆ రోజున వారాంతపు సంత కావడంతో జిల్లా నలుమూలల నుంచి ఆదివాసులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఇది గమనించిన పోలీసులు సమావేశానికి అనుమతి లేదంటూ వచ్చే ప్రజలను లోపలికి వెళ్లకుండా ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సమావేశానికి వెళ్లే ఓ ఆదివాసీ మహిళకు పోలీసులు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇద్దరి మధ్య మాట మంటి పెరగడంతో అది కాస్త తీవ్ర స్థాయికి చేరుకుంది. దీంతో కోపోద్రిక్తురాలైన ఆ మహిళ తన చేతిలో ఉన్న కొడవలితో ఆ కానిస్టేబుల్ పొట్టలోకి కొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే తన ప్రాణాన్ని వదిలిపెట్టాడు. దీంతో సమావేశంలో పోలీసులకు, ఆదివాసులకు మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పరిస్థితి చెయ్యి దాటి పోవడంతో అప్పటి ఆర్డీఓ అంబరీష్ పోలీసుల కాల్పులకు అనుమతి నివ్వడంతో ఇకేముంది పోలీసులు తమ తుపాకి గుండ్లకు పని పెట్టడంతో ఆదివాసులు పిట్టల్లా రాలి పోయారు. మరికొందరు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని నలు దిక్కుల్లా పరుగెత్తారు. ఈ సంఘటనలో కేవలం 11 మంది మాత్రమే చనిపోయినట్లు ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయి. కాని ఆదివాసులు మాత్రం తమ వారు పదుల సంఖ్యలో తమ ప్రాణాలను అర్పించారని ఆదివాసులు పేర్కొంటున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఆంక్షలే...!

వారి స్మృతి చిహ్నంగా ఇంద్రవెల్లిలోని హీరాపూర్‌లో వారి స్మారకార్థం పీడబ్ల్యూజీ (గ్రూప్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఇక్కడ ప్రతియేటా ఏప్రిల్ 20న ఇక్కడ అమరుల నివాళి కి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తోంది. పరిసర ప్రాంతం 5కిలోమీటర్ల వరకు 144 సెక్షన్ విధించడంతో పాటు అటు ఉట్నూర్ ఎక్స్ రోడ్డు నుంచి గుడిహత్నూర్ వరకు ప్రజలు రాకుండా గట్టి పోలీసు బందోబస్తు విధించేవారు. ఆ రోజున సంస్మరణ దినానికి అనుమతులు ఇచ్చేవారు కాదు.

ప్రత్యేక రాష్ట్రంలో ఆంక్షలకు సడలింపు..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం పోలీసుల బందోబస్తు మధ్య కొన్ని ఆంక్షలతో అమరవీరుల స్థూపం వద్దకు పూజలకు అనుమతినిచ్చింది. ప్రస్తుతం అమరులైన కుటుంబీకులతో పాటు ఆదివాసులు వారి ఆచార సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో ముందుకు

● ఎమ్మెల్యే అనిల్ జాదవ్

● 8 నెలల్లో రూ.80కోట్లతో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-బోథ్

ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడారు. తను గెలిచి ఎనిమిది నెలలు కావస్తున్నప్పటికే నియోజకవర్గంలో రూ.80కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రూ.13.60 కోట్లతో ఇచ్చోడ రోడ్డుతో పాటు సెంటర్ లైటింగ్, రూ.3.80 కోట్లతో కొల్హారి మోర్కండి బ్రిడ్జి నిర్మాణం, రూ2కోట్లతో బోథ్ మండలంలోని నాగపూర్ రోడ్డు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.4కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, ఎమ్మెల్సీ నిధులతో రూ.2 కోట్ల హైమాస్ట్ లైట్లు రూ.13.60కోట్లతో భీంపూర్ నుంచి కరంజి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం, రూ.7కోట్లతో రాజూరా రోడ్డు, రూ.2.80కోట్లతో బోథ్ కంద్రివాకు బ్రిడ్జి, రూ.12.60 కోట్లతో కైలాస్ టేక్డీ సీసీ రోడ్డు నిర్మాణం, రూ.2కోట్లతో సొనాల, శివాజీ చౌక్ నుంచి ప్రాథమిక పాఠశాల వరకు సీసీ రోడ్డు అలాగే నియోజకవర్గంలోని కోటి రూపాయల నిధులతో ఆయా గ్రామాల్లో సవారి బంగ్లాలు నిర్మించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో పాటు నూతనంగా ఏర్పాటైన మండలం సొనాల, భీంపూర్, సిరికొండ, మండలంలోని నూతన కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే సిరిచెల్మ నుంచి పెంబి వరకు, మోర్కండి నుంచి అడెల్లి రోడ్డు, నిర్మాణానికి ప్రత్యేక నిధులు సమకూర్చి రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటైన కుప్టి ప్రాజెక్టును అతి త్వరలో నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించేందుకు కృషిచేసి బజార్‌హత్నూర్ మండలంలోని దేగామ భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి భూనిర్వాసితులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అలాగే సిరికొండ మండలంలో మల్లికార్జున ఆలయం, భీంపూర్ మండలంలోని వెంకటేశ్వర ఆలయానికి దేవదాయశాఖ నుంచి నిధులు మంజూరు చేసి, ఆలయాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ నిధులతో సహాయం అందించడం జరిగిందన్నారు. ఆర్థికంగా వెనుకబడ్డ ప్రతి ఒక్కరికి ఆస్పత్రి శస్త్ర చికిత్స కొరకు నిధులను సమకూర్చడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామాల్లో ప్రతి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

● టీడీపీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా



నవతెలంగాణ-ఉట్నూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని ఐటీడీఏ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా గిరిజనుల అభివృద్ధి, వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్త అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి సోమవారం గిరిజన ప్రజల నుంచి స్వీకరిస్తున్న అర్జీలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. గిరిజనులకు విద్య, వైద్యం, రోడ్లు, తాగు నీరు, ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇంకా మెరుగైన విద్యను అందించి రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులకు అందే విధంగా చూస్తున్నామన్నారు. గురుకులాలు, అమ్మ ఆదర్శ పాఠశాల, వసతి గృహాల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. గిరిజన తండా, గూడెల్లో విద్య వైద్యం, తాగు నీరు సమస్యలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. వైద్య సిబ్బంది గిరి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

సమస్య ఎక్కడో నవతెలంగాణ అక్కడ

● మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు

నవతెలంగాణ-ఉట్నూర్



సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నవతెలంగాణ పత్రిక విలేకరులు ఉంటారని మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు అన్నారు. అనునిత్యం ప్రజల పక్షన ఉంటూ మండల, గ్రామీణ ప్రాంత ప్రజల సాధక బాద కాలను, జరిగిన వాస్తవాలను ప్రజలు, అధికారుల ముందుకు ఎప్పటికప్పుడు తెస్తుందని అన్నారు. తాజా సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్న నవతెలంగాణకు 9వ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక వర్గానికి అండగా నిలిచేది

నవతెలంగాణ-ఉట్నూర్



నవతెలంగాణ దినపత్రిక నిరంతరం సమాజంలో జరుగుతున్న అన్యాయలను వెలుగులోకి తీసుకువస్తూ కార్మికవర్గానికి అండగా నిలుస్తోందని ఉట్నూర్ సీఐ మొగిలి అన్నారు. కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకోవెళ్లి సమస్యల పరిష్కారంలో తనదైన పాత్ర పోషిస్తోందని కొనియాడారు. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యం, జర్నలిస్టు, కార్యాలయ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

నవతెలంగాణ-బోథ్



ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం నవతెలంగాణ పత్రిక కృషి చేస్తోందని డాక్టర్ నవీన్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన పత్రిక యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కోసం నిరంతరం కృషిచేసి అనుక్షణం ప్రజల తరుపున పోరాడే ఏకైక పత్రిక నవతెలంగాణ అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ

నవతెలంగాణ-బోథ్



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ పత్రిక నిలుస్తూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజన కార్మికుల పక్షాన నిలబడే ఏకైక పత్రిక అన్నారు. ప్రజా సమస్యలపై, రైతులకు న్యాయం చేకూరే విదంగా ప్రత్యేక కథనాలతో ప్రభుత్వాన్ని కదిలించే విదంగా కృషి చేస్తోందని అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవ సందర్భంగా ప్రజలకు పాఠకులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.


పక్షపాతం లేని పత్రిక నవతెలంగాణ

శ్రీనివాస్ ఎంపీడీఓ, బజార్‌హత్నూర్

నవతెలంగాణ-బజార్‌హత్నూర్



పత్రికను గత కొన్ని సంవత్సరాల నుంచి చదువుతున్నాను. ఎవరి పక్షాన ఉండకుండా ప్రజల పక్షాన నిలుస్తూ, సమస్యలపై అధికారులకు సమాచారం అందిస్తూ, బజార్‌హత్నూర్ మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై నవతెలంగాణ దినపత్రిక కథనాలు రాస్తూ, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందు ఉంటుంది. ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ, ప్రజలను చైతన్య పరుస్తుంది. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.


నవతెలంగాణ యాజమాన్యానికి,
పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ
9వ
Dr. MUJEEB
- P.M.P
A.N Fist Aid Center
BAZARHATNOOR



పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి,
పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు,
నవతెలంగాణ
9వ
గండ్రత్ అశోక్ RMP
గ్రా॥ కప్పర్ల, మం॥ తాంసి


ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ దిన పత్రిక
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SC (GIRLS) HOSTAL - UTNOOR


నవతెలంగాణ యాజమాన్యానికి,
పాత్రికేయులకు, సిబ్బందికి....
శుభాకాంక్షలు
Dr. Tandra Bhojanna
- R.M.P
SAI PRIYA
Fist Aid Center
Main Road, BAZARHATNOOR


పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు,
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి-తాంసి



నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నవతెలంగాణ
ANNIVERSARY CELEBRATIONS
రాథోడ్ రోహిదాస్
ఏఈ - విద్యుత్ శాఖ ఇంద్రవెల్లి


ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అగ్రి డీలర్స్ అసోసియేషన్ - ఇచ్చోడ


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఖయ్యూం
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
ఉట్నూర్, జిల్లా ఆదిలాబాద్


నవతెలంగాణ దిన పత్రిక
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బెల్లపు పుష్ప
ఆర్ఎంపి
గ్రా॥ గిరిగామ, మం॥ తాంసి
వాడయి తులసిరామ్
ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు - తాంసి


నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
GOURAV KUMAR
- R.M.P
9th ANNIVERSARY
నవతెలంగాణ
JYOTHI FIRST AID CENTRE
Vinayak chowk, Adilabad



నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రాధిక రాథోడ్
భారతీయ జనతా పార్టీ
ఇంద్రవెల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు


ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ దిన పత్రిక
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కావలి సంతోష్
వైస్ చైర్మన్
మున్సిపల్-ఖానాపూర్, జి॥ నిర్మల్


నవతెలంగాణ దిన పత్రిక
9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రాజుర సత్యం
మున్సిపల్ చైర్మన్
మం॥ ఖానాపూర్, జి॥ నిర్మల్
నవతెలంగాణ
ANNIVERSARY CELEBRATIONS


నవతెలంగాణ
9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రధాన్ గజానన్
SRI PULAJI BABA
Fist Aid Center
Vill: Girigama, Mdl Tamsi


ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ దిన పత్రిక
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
9వ
శ్రీ జావీద్ అలీ
ఇంచార్జీ ఫైర్ ఆఫీసర్
మం॥ ఖానాపూర్, జి॥ నిర్మల్


పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి,
పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు,
నవతెలంగాణ
9
PRAMEELA
Post matric warden
Girls, Indravelli

అందమైన జిల్లా.. వనరుల ఖిల్లా..!

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర చిత్రపటంలో అగ్రభాగన ఉండే ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకతలకు కొదువలేదు. విస్తారమైన వన సంపదతో పాటు అపారమైన ఖనిజ సంపద కూడా జిల్లాలో ఉంది. ఆదిలాబాద్ విస్తీర్ణంలో 4153.52 స్క్వేర్ కిలోమీటర్లు ఉండగా..ఇందులో 1706.89 స్క్వేర్ కిలో మీటర్లు అటవీ విస్తీర్ణం ఉంది. జిల్లాలో 18మండలాలు ఉండగా 243 గ్రామ పంచాయతీలున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 7,08,972 జనాభా ఉండగా ఇందులో 3,56,407మంది పురుషులు, 3,52,565మంది మహిళలు ఉన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా పేరు చెప్పగానే ఇక్కడ పత్తి పంటకు ప్రత్యేకమని చెబుతుంటారు. ఇక్కడ ప్రతి ఏటా 4.50లక్షల ఎకరాల్లో పత్తి సాగుచేయడమే కాకుండా పత్తి మార్కెట్ కూడా ఆసియాలోనే పేరుగాంచడం ప్రత్యేకత సంతరించుకుంది. ఇక్కడ పండించే పత్తికి ఎనలేని గుర్తింపు ఉండటం కలిసివచ్చే అంశం. ముఖ్యంగా పత్తి, సోయా ఆధారిత పరిశ్రమలతో పాటు టోమాటో జ్యూస్ వంటి పరిశ్రమలు నెలకొల్పాలని అనేక ఏండ్ల నుంచి డిమాండ్ ఉన్నా ప్రభుత్వాలు,పాలకపక్షాలు పట్టించుకోవడం లేదు. వీటిని ఏర్పాటుచేస్తే జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి సాధించడంతో పాటు వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి లభించే అవకాశం ఉంటుంది.

జాతీయ రహదారి సౌకర్యం..!

దేశంలోనే అతిపెద్ద రహదారిగా భావించే 44వ జాతీయ రహదారి సైతం జిల్లా మీదుగానే వెళ్తుంది. ఈ రహదారి వెంబడి పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామని ఇది వరకే ప్రభుత్వాలు చెప్పినా కార్యరూపం దాల్చడం లేదు. ఒకవేళ ఈ రహదారి వెంబడి పరిశ్రమలు నెలకొల్పితే అనేక మందికి ఉపాధి లభిస్తుంది. మరోపక్క ఆదిలాబాద్- ఆర్మూర్ రైల్వేమార్గానికి కూడా సర్వే పూర్తయింది. ఈ పనులు ప్రారంభమైతే భవిష్యత్తులో రాష్ట్ర రాజధానికి రవాణ మార్గం మరింత సులువుగా మారుతుంది.

ఖనిజ నిక్షేపాలు అపారం..!

జిల్లాలో అటవీ సంపదతో పాటు ఖనిజ నిక్షేపాలు కూడా ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక్కడ మాంగనీస్, లాటరైట్, సున్నపురాయి, స్టోన్ మెటల్, స్టోన్‌ల్యాబ్స్, ఆర్డినరీ సాండ్ తదితర ఖనిజాలు కలిగిఉన్నాయి. ఇక్కడ ఇది వరకే మాంగనీస్ పేరుగాంచగా.. ఇక్కడ్నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు రవాణా అవుతోంది. మరోపక్క జిల్లా కేంద్రంలో మూతపడిన సీసీఐ పరిశ్రమను కూడా తెరిపించాల్సి అవసరం ఉంటుంది. మరో వందేళ్లకు సరిపడా సున్నపురాయి ఇక్కడే లభించడం, సమీపంలోనే నీటి వసతి, రైల్వే వ్యవస్థ, జాతీయ రహదారి వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఈ పరిశ్రమను తెరిపిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు సిమెంటును వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం లభిస్తుంది.

అందమైన జలపాతాలు..!

ఆదిలాబాద్ జిల్లా అనగానే దట్టమైన అడవులతో పచ్చదనం పరుచుకున్నట్లు కనిపిస్తుంది. కొండల మధ్య జాలువారుతున్న అందమైన జలపాతాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్రంలోనే ఎత్తైన జలపాతంగా పేరుగాంచిన కుంటాలతో పాటు సమీపంలోనే పొచ్చర, కనకాయి వంటి జలపాతాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి ఈ జలపాతాలను వీక్షించేందుకు అనేక మంది పర్యాటకులు వస్తుంటారు. కానీ ఇక్కడ మౌళిక వసతులు పూర్తిస్థాయిలో లేకపోవడం కారణంగా పర్యాటకంగా అభివృద్ధి సాధించలేకపోతోంది. హరితహోటల్‌లు ఏర్పాటుచేయాలని అధికారులు ప్రతిపాధనలు సిద్ధం చేసినా కార్యరూపం దాల్చడం లేదని తెలుస్తోంది. మరోపక్క సాత్నాల, మత్తడివాగు, చనక-కోర్ట వంటి సాగు నీటి ప్రాజెక్టులు పంటలకు ఉపయోగపడుతూనే పర్యాటక ప్రదేశాలుగానూ కనువిందు చేస్తున్నాయి.

c m y k

ప్రజల పత్రిక నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఉట్నూర్



ప్రజా సమస్యలను పరిష్కారంలో ప్రజల పక్ష పాతిగా పేరొందిన నవతెలంగాణ దినపత్రికకు ఐటీడీఏ ఈఈ రాథోడ్‌భీంరావు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బంది, జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిలపారు. ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న యాజమాన్యం ప్రజల సమస్యలను ఎప్పటికిప్పుడు వెలుగులోకి తేవాలని అన్నారు.

రాజకీయాలకు అతీతంగా

నవతెలంగాణ-బోథ్



రాజకీయాలకు అతీతంగా నిలబడే ఏకైక పత్రిక నవతెలంగాణ అని బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు మేడిచెల్మ ప్రవీణ్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, కార్మిక ఆయా సంఘాల తరపున పోరాడే పత్రిక అన్నారు. నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షాన నిలబడి సమస్యలు విలుగులోకి తీసుకువచ్చే విదంగా నిర్భయంగా వార్తా కథనాలు రాసే పత్రిక అన్నారు. మరిన్ని ప్రజల సమస్యలపై కలం ద్వారా పోరాడాలని కోరారు. నవతెలంగాణ వార్షికోత్సవ సందర్భంగా పత్రిక పాఠకులకు సిబ్బందికి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

● శంకర్ తహసీల్దార్, బజార్‌హత్నూర్

నవతెలంగాణ-బజార్‌హత్నూర్



అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యలపై అధికారులకు సమాచారం అందిస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ, పేద ప్రజల సమస్యలను ప్రభుత్వానికి సమగ్రంగా తెలియజేస్తూ, నిజాయితీగా పనిచేస్తున్న నవతెలంగాణ పత్రిక విలేకరులకు, సిబ్బందికి అభినందనలు నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారుపేరుగా ఉన్నటువంటి నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు సిబ్బందికి శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

● డిప్యూటీ తహసీల్దార్ రామారావు, ఇచ్చోడ

నవతెలంగాణ-ఇచ్చోడ



నవతెలంగాణ తెలుగు దినపత్రిక 9సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నవతెలంగాణ యజమాన్యానికి, విలేకరులకు, శ్రేయోభిలాషులకు నా ప్రత్యేక హర్ధిక శుభాకాంక్షలు. ఒక నిబద్ధతతో వార్తను వార్తగా ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఎన్నో ఉన్నతమైన ప్రమాణాలను నవతెలంగాణ పాటిస్తుంది. ప్రజలను చైతన్య పరుస్తూనే తన ధర్మాన్ని పాటిస్తున్నారు. జర్నలిజంలో ప్రొఫెష్నలిజంతో పాటు మానవీయ కోణంలో వార్త కథనాలను ప్రచూరిస్తారు. నవ తెలంగాణ విజయవంతంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాను.

ప్రజల గొంతుక నవతెలంగాణ దినపత్రిక

నాయిని సంతోష్, బీజేపీ టౌన్ ప్రెసిడెంట్

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్



ప్రభుత్వం ఏదైనా ప్రజల పక్షాన ఉండి, నిజాన్ని నిర్భయంగా ప్రత్యేక కథనాల రూపంలో ప్రచురించే నవతెలంగాణ తెలుగు దిన పత్రిక తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హార్ధిక శుభాకాంక్షలు.

ప్రభుత్వం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తోంది

● ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నవతెలంగాణ-ఉట్నూర్

రాష్ట్ర ప్రభుత్వం పెదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రభుత్వం ఏర్పాటయిన కొన్ని నెలలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీపథకం కింద రూ.10 లక్షల భీమా, గృహ జ్యోతి పథకం కింద రూ.200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500కే గ్యాస్ అందిస్తున్నామని తెలిపారు. త్వరలో ఇళ్ళు లేని నీరు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. రూ.4వేల పెన్షన్, మహిళలకు రూ.2500 ఇస్తామన్నారు. నాగోబా ఆలయానికి, ఇంద్రవెల్లి అమర వీరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు, అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేసిందన్నారు. స్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు బడ్జెట్‌లో మొదటి ప్రాధాన్యత ఇచ్చిందని, రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమాకు కేటాయించిన నిధులతో రైతుల్లో అనందాన్ని నింపిందనారు. ఇల్లు కట్టుకోవడానికి రూ.ఐదు లక్షలు ఆర్థిక సాయం కూడా చేస్తుందని, గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉన్న సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా చూస్తుందనారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పోరాడుతుందని, రైతులకు మేలు జరగాలని కోరారు. ఖానాపూర్ నియోజికవర్గంను అభివృద్ధి చెందే దిశగా ముందుకు సాగుతున్నానని అన్నారు. నా పై ఎంతో నమ్మకంతో నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరి రుణం తీర్చే వరకు నిద్ర పోయేది లేదని, ఏక్కడ సమస్య వచ్చినా నేరుగా ప్రజలు నా దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ప్రభుత్వం రూ.రెండు లక్ష్యల రుణ మాఫీ కూడా చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో ఉండలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టో ఇచ్చిన మాటకు తప్పని పరిస్థితుల్లో అమలు చేసి ఇచ్చిన మాటలను పూర్తి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకంతో ఉండలని అన్నారు. కలం పేరుతో ముందుకు దూసుకు వెళు _న్న నవ తెలంగాణ తెలుగు దినపత్రిక యాజమాన్యం, జర్నలిస్టు, కార్యాలయ సిబ్బందికి 9వ వార్షకోత్సవం శుభాకాంక్షలు.



ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

● ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజురా సత్యం

నవతెలంగాణ-ఖానాపూర్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఖానాపూర్ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజురా సత్యం అన్నారు. ఆయన నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడారు. ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కొత్త ఆలోచనలతో ఆర్థికంగా అన్ని విధాల అభివృద్ధి కోసం ఆదాయాన్ని మున్సిపాలిటీకి అందే విధంగా సమకూరుస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోపే మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఖానాపూర్ పట్టణంలోని ప్రధాన వీధులను ఎప్పటికప్పుడు కార్మికులచే పరిశుభ్రంగా ఉంచుతున్నామన్నారు. డ్రైనేజీలు సైతం ఎప్పటికప్పుడు తీస్తున్నామని జ్వరాలు ప్రబలకుండా దోమల కోసం వార్డుల్లో డీడీటీని పిచికారి చేస్తున్నామని అన్నారు. ఖానాపూర్‌లో ఎన్నో ఏండ్లుగా ఉన్నా వారసంత సమస్యను పరిష్కరించామని తెలిపారు. గతంలో వారంలో రెండు రోజులు జరిగే వారసంత చాలా సమస్యగా ఉండేదని, హాస్పిటల్‌కు ఆటోలు కానీ అంబులెన్స్ వెళ్లే సౌకర్యం కూడా ఉండేది కాదని అన్నారు. వారసంతకు వచ్చి కూరగాయలు తీసుకొని దూరంగా వెళ్లడం ఇబ్బందిగా ఉందని, పెద్ద సంఖ్యలో మహిళలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఆస్పత్రిలోకి సైతం అంబులెన్స్ వెళ్లకుండా ఇబ్బందిగా ఉండేదని పలువురు తమ దృష్టికి తీసుకురావడంతో అంగడిబజార్ రూపురేఖలను పూర్తిగా మార్చామని తెలిపారు. అంతేకాకుండా అన్ని వార్డులలో నూతన బోర్లను వేయించామని, విద్యానగర్‌లో మన ఊరు మనబడి నూతనంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అంతేకాకుండా రూ.4.80కోట్ల నిధులతో అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయా వార్డులలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో ఖానాపూర్ మున్సిపాలిటీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



సీజనల్ వ్యాధులు ఎక్కువగా తాగేనీరు, తినే ఆహారం దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమని ఆదిలాబాద్ పట్టణానికి చెందిన శ్రీకృష్ణ ఆస్పత్రి ప్రముఖ వైద్యులు డా.క్రాంతికుమార్ సూచించారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. సీజనల్ లో అధికంగా వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన చుట్టూ పరిసరాల ప్రాంతంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిలో దోమలు వృద్ధి చెందుతాయని ఆ దోమలు కుట్టడం వలన రోగాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సీజనల్ ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జ్వరాలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని సూచించారు. చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని తాగేనీరు, తినే ఆహారం నాణ్యమైనదిగా ఉండాలని అన్నారు. మన ఇంటి ముందు ఉండే నాలాల దగ్గర మురుగు నిల్వ కాకుండా చుట్టూ గడ్డి పెరగకుండా చూసుకోవాలన్నారు. ఈ సీజనల్‌లో ఆరోగ్యం పట్ల ఎలాంటి సందేహాలున్న వెంటనే వైద్యున్ని సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకొని, జాగ్రత్త పడాలని సూచించారు.

పేదల పక్షాన పోరాడే పత్రిక నవతెలంగాణ

● మండల వ్యవసాయ అధికారి జాదవ్ కైలాష్, ఇచ్చోడ

నవతెలంగాణ-ఇచ్చోడ

విజయవంతంగా తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని, పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ దినపత్రికకు ఆర్థిక శుభాకాంక్షలు పేదల, కార్మికుల, కర్షక, బడుగు బలహీన పక్షాన నిలబడి ఈ తొమ్మిది సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడంలో ఎంతో కృషి ఉంది. పేదల పక్షాన నిలబడి వారి సమస్యలను నవతెలంగాణ దినపత్రిక ద్వారా అధికారులకు ప్రభుత్వానికి సమాజం దృష్టికి తీసుకురావడం తద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా వారు ప్రయత్నం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం. నిర్భయంగా నిజాన్ని నిష్పక్షపాతంగా చాటుతున్న నవతెలంగాణ దినపత్రిక మున్ముందు ఎన్నో వసంతాలు పూర్తి చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.



ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు..!

- ప్రభుత్వం నుంచి అవసరమైన ప్రోత్సాహం
- పండ్లు, కూరగాయల సాగుకు రాయితీపై స్ప్రింకర్లు
- పంట సాగు పట్ల ఏటా పెరుగుతున్న రైతుల సంఖ్య

జిల్లాలో అధికంగా పత్తి, సోయా, కంది పంటలు అధికంగా సాగవుతున్నాయి. తాజాగా ఆయిల్‌పామ్ సాగుపైనా రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ పంట సాగు చేస్తే అధిక లాభాలు వస్తుండటంతో ఎక్కువ మంది రైతులు ముందుకొస్తున్నారు. ఏటా ఈ పంట సాగు చేస్తున్న రైతుల సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వం ఈ పంటలు సాగు చేసిన రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తుండటంతో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఉద్యానవనశాఖ అధికారులు సైతం ప్రస్తుతం ఆయిల్‌పామ్ సాగుపైనే అధికంగా దృష్టిసారించారు. ఈ పంటల వైపు రైతులను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో శాఖాపరంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ పంట సాగులో అంతరపంటలు కూడా వేసుకునే సౌలభ్యం ఉండటం.. మార్కెట్ సౌకర్యం కూడా సులువుగా ఉండటంతో రైతులు సైతం ఈ పంట వైపు మొగ్గుచూపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో ఎక్కువగా పత్తి సాగవుతుండగా.. తర్వాత స్థానంలో సోయా, కంది పంటలు ఉన్నాయి. మిగితా జొన్న, మొక్కజొన్న తదితర పంటలు సాగవుతున్నాయి. కానీ ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించడంతో రైతులు సైతం ఈ పంట వైపు మొగ్గుచూపుతున్నారు. రైతుల్లోనూ మార్పులు రావడం.. ఆధునిక పంటల సాగు వైపు దృష్టిసారించడం మూలంగా జిల్లాలో కొత్తరకం పంటలు సాగయ్యేందుకు అవకాశం లభిస్తోంది. ఫలితంగా జిల్లాలో ప్రతి ఏటా పంటల విస్తీర్ణం పెరుగుతోంది. ఈ ఏడాది 671మంది రైతులు 2100 ఎకరాల్లో సాగు చేసేందుకు ముందుకొచ్చారు. 2022 నుంచి క్రమంగా రైతులు ఈ పంట వైపు దృష్టిసారిస్తున్నారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం ఉండటంతో రైతులు సైతం సంతోషంగా ముందుకొస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది

ఆయిల్‌పామ్ పంటలను సాగు చేసే రైతులకు ఎకరానికి మొక్కల కోసం రూ.11,600 చొప్పున అందజేయడంతో పాటు ఎరువులు, అంతర పంటల కోసం ఏడాదికి రూ.4200చొప్పున నాలుగేండ్లలో రూ.16,800చొప్పున అందిస్తోంది. వీటితో పాటు డ్రిప్ సిస్టమ్ కోసం మరో రూ.22,518 అందిస్తుండగా.. నాలుగేండ్లలో ఈ పంట కోసం ఎకరానికి రూ.4200చొప్పున మొత్తం రూ.50,918లను ప్రభుత్వం అందిస్తోంది. జిల్లాలో రైతులకు అవసరమైన మొక్కలు కూడా అందుబాటులో ఉన్నాయి. వరి సాగు నుంచి రైతులను క్రమంగా ఆయిల్‌పామ్ వైపు దృష్టిసారించేలా అవగాహన కల్పిస్తున్నారు. ఈ పంటను ఏ రకం నేలలోనైనా సాగుచేసేందుకు వీలుంటుంది. కానీ నీటి వసతి పుష్కలంగా ఉండటంతో పాటు మొక్కకు రోజుకు 200లీటర్ల నీటిని అందించగా..వేసవిలో 300లీటర్లు అవసరమవుతాయి. కేవలం మూడున్నర ఏండ్లలోనే పంట దిగుబడి వస్తుంది. ఎకరానికి రూ.లక్ష ఆదాయం వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. ముఖ్యంగా పండించిన పంటను కూడా ఆయా కంపెనీల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఇందులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకపోవడంతో పాటు దళారీ వ్యవస్థ ఉండకపోవడం రైతులకు ఆనందాన్నిస్తోంది. కూలీల ఖర్చు కూడా ఏ మాత్రం ఉండదు. మరింత మంది రైతులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అధికారులు చెబుతున్నారు.

కూరగాయల తోటలకు ప్రోత్సాహం

జిల్లాలో గతంలో పోల్చితే పండ్ల తోటలతో పాటు కూరగాయల సాగు గణనీయంగా పెరిగింది. జిల్లాలో పండ్ల తోటలు వెయ్యి ఎకరాల్లో సాగవుతుండగా.. 2430 ఎకరాల్లో కూరగాయాలు, రెడ్‌మిర్చి,పసుపు పంటలను 1100 ఎకరాలు, ప్లాంటేషన్ 2100 ఎకరాలు, పూల సాగు 10 ఎకరాలు, ఆగ్రో ఫారెస్టీ సాగు మరో 210 ఎకరాల్లో సాగవుతోంది. ఈ పంటల సాగు కోసం ప్రభుత్వం స్ప్రింకర్లను రాయితీపై అందజేస్తోంది. ముఖ్యంగా ఈ పంటల సాగు కోసం లైసెన్సులు కలిగిన నర్సరీలు కూడా ఉన్నాయి. రసాయనిక ఎరువులు తగ్గించడం కారణంగా కూరగాయల సాగులో మంచి దిగుబడులు వస్తున్నాయి. వీటితో పాటు బాంబో(వెదురు)సాగు కోసం రాయితీలపై మొక్కలను పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుంది. కూరగాయలు, పండ్ల తోటలకు గతంలో ప్రభుత్వం రాయితీలు ఇవ్వలేదు. కానీ ఈ పంటల సాగును పెంచాలనే ఉద్దేశంతో ప్రస్తుతం రాయితీలు అందజేస్తోంది. ముఖ్యంగా ఆయా పంటల సాగు పద్ధతులపై ప్రత్యక్షంగా రైతులకు అవగాహన కల్పించేందుకు అధికారులు వివిధ ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. ఈ ఏడాది కూడా రైతులను వివిధ పంటల సాగును ప్రత్యక్షంగా చూపించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్తున్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులు అవలంభిస్తూ నూతన పంటల పంటల సాగుపై దృష్టిసారిస్తే బాగుంటుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.



రైతుకు ఆయిల్ పామ్ మొక్కలు అందిస్తున్న ఉద్యానవన శాఖ అధికారి సుధాకర్



రైతులు ముందుకు రావాలి

సుధాకర్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి




అయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహకాలు అందిస్తోంది. జిల్లాలో ఇప్పటికే ఈ పంట సాగు పట్ల రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ పంటతో అధిక లాభాలు పొందేందుకు అవకాశం ఉంటుంది. పంట విక్రయానికి మార్కెట్ సౌకర్యం కూడా సులభంగా ఉంటుంది. జిల్లాలోని రైతులు మరింత మంది ముందుకొచ్చి సాగు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.

కనువిందుగా కనకాయి జలపాతం

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

జలజలపారే ప్రకృతి సేలయేర్లు పాలనుర్గుల పరువళ్లు తొక్కుతోంది. అదే కనకాయి జలపాతం ఇది ప్రజల మనస్సును ఆకర్షిస్తోంది. ప్రకృతి రమణీయమైన ఈ జలపాతం బజార్‌హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బలాన్‌పూర్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉంది. ఈ జలపాతానికి వెళ్లాలంటే ఇచ్చోడ నుంచి బజార్‌హత్నూర్ మండలానికి ఆర్‌అండ్‌బీ రహదారి గుండా బలాన్‌పూర్ గ్రామ సమీపంలోని కనకదుర్గ దాబా వద్ద నుంచి మూడు కిలోమీటర్లు కాలినడకన చేరుకోవచ్చు.

జలపాతానికి కనీస రోడ్డు వసతిలేక పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురద రోడ్డుపై నుంచే జలపాతాన్ని సందర్శిస్తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని పర్యటక కేంద్రంగా గుర్తిస్తే మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | ఆగస్టు 28, 2024 | www.navatelangana.com

గంజాయి సాగు చేస్తున్న ఇద్దరిపై కేసు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని సాలేగూడ గ్రామంలో పత్తిలో అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్న నైతం జ్యోతిరాం(47), నైతం మంతు(37) ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు సాగు చేసినా, అమ్మినా నేరమన్నారు. మండలంలో దీనిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అయినా కొందరు గుట్టు చప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నారని తెలిపారు. ఎవరు సాగు చేసినా చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సాలెగూడలోనూ యాభై గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.



సొనాల వాసికి స్వామి వివేకానంద జాతీయ అవార్డు

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామానికి చెందిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్‌కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జాతీయ అవార్డు ప్రకటించారు. ఆయన సామాజిక సేవలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు గుర్తించి అవార్డు అందించినట్లు రాజ్‌కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగే దక్షిణ భారతదేశ జాతీయ రచయితల సమావేశంలో ఈ అవార్డును జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అందించనున్నట్లు తెలిపారు.



ఏజెన్సీ బంద్ ప్రశాంతం



నవతెలంగాణ - కాసిపేట

ఆదివాసీ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన ఏజెన్సీ బంద్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీతో పాటు వివిధ గ్రామాల్లో తుడుందెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో బంద్ చేయించారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటు చేయాలని, జీవో ఎంఎస్ నెంబర్ 3 కొనసాగించాలని, ఐటీడీఏలో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, 29 శాఖలో ఉన్న జీవోలను చట్టం చేయాలని, ఆదివాసీ పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ బంద్‌కు సహకరించిన వారికి ఆదివాసీ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయక్‌పోడ్ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల బాపు, తుడుందెబ్బ మండల గౌరవ అధ్యక్షులు ఆత్రం జంగు, మండల అధ్యక్షుడు సంద్ర భూమయ్య ఉపాధ్యక్షులు సిడాం శంకర్, నాయకులు మడావి తరుణ్, మరప పవన్, రజిని, ఆత్రం వంశీ, సిడాం హనుమంతు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

నవతెలంగాణ-ఉట్నూర్



ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటీడీఏ పీఓ ఖుష్బూగుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం లక్షెట్టిపేట(బి), లక్షెట్టిపేట(జి) ఆశ్రమ ఉన్నత పాఠశాలలను పీఓ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల అటెండెన్స్, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్షాల నేపథ్యంలో దోమలతో వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-నస్పూర్



మహిళలు, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, షీ టీం ఎస్సై హైమా అన్నారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్(ఏఐఎస్బి) జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీగౌడ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని విశ్వశాంతి హైస్కూల్‌లో విద్యార్థులకు, సిబ్బందికి మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, పిల్లల రక్షణ, భద్రత, షీటీమ్స్, భరోసా సెంటర్ పనిచేస్తున్నాయని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,టీ సేఫ్ అప్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. షీటీమ్, పోలీస్‌శాఖ అవగాహన కార్యక్రమాల ద్వారా స్కూలు, కాలేజీ విద్యార్థులకు ఏదైనా సమస్య ఉంటే డయల్ 100కు కాల్ చేయాలని, స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లైంగికంగా వేధించటం, వెంటపడటం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైంగికంగా వేధిస్తే ఎవరైన భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వారిని గుడ్డిగా నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమను ఎవరైన వేధిస్తే మహిళలు, బాలికలు రామగుండం షీటీమ్ నెంబర్ 6303923700, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో షీటీమ్, భరోసా సెంటర్ సిబ్బంది, ఎఐయస్‌బి జిల్లా నాయకులు అనిల్‌కుమార్, కుతూబ్, ప్రధానోపాధ్యాయురాలు జహేద బేగం, కరస్పాండెంట్ రమేష్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిపై లైంగికదాడికి ప్లకార్డులతో నిరసన

నవతెలంగాణ-లక్షెట్టిపేట



కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి, హత్యను నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం, ఐకేపీ మండల సమైక్య కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మిక సంఘం, ఐకేపి వివోఏ ఉద్యోగుల సంఘాల(సీఐటీయు) ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళల కొరకు ఎన్ని చట్టాలు వచ్చినా వాటిని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం, ఐకేపీ వివోఏ ఉద్యోగుల సంఘ నాయకులు కాంతమ్మ, సత్తక్క, అనిత, లచ్చన్న, ఎల్లవ్వ పోసవ్వ లక్ష్మిరాజం, వినోద, శేష పాల్గొన్నారు.

మరోసారి ప్రజాపాలన..!

- సెప్టెంబర్ 17 నుంచి పది రోజులు నిర్వహణ
- రేషన్‌కార్డులు, ఆరోగ్యకార్డులకు దరఖాస్తుల స్వీకరణ
- వీటి కోసం ఆతృతగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులు
- తాజా ప్రభుత్వ నిర్ణయంతో అర్హులైన వారిలో ఆనందం

ప్రభుత్వ పథకాల అమలు కోసం మరోసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజుల పాటు చేపట్టాలని భావించింది. ఇందుకు సంబంధించి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా చేపట్టే ప్రజాపాలనలో కొత్త రేషన్‌కార్డులతో పాటు ఆరోగ్యకార్డుల జారీ కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల అనేక మంది లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇన్నాండ్లు రేషన్‌కార్డులు లేక ఇబ్బందులు పడిన అర్హులైన నిరుపేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తొలి విడత ప్రజాపాలన నిర్వహించినా రేషన్‌కార్డులు మినహా వివిధ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించింది. తాజాగా ఏండ్లుగా ప్రజల నోళ్లలో నానుతున్న రేషన్‌కార్డులతో పాటు ప్రజారోగ్యం దృష్ట్యా విధిగా ఆరోగ్యకార్డులు సైతం జారీ చేయాలని నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం రెండో విడత ప్రజాపాలనకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ప్రతి ఆరు నెలలకోసారి నిర్వహిస్తామని ఇది వరకే ప్రకటించిన ప్రభుత్వం చెప్పినట్లుగానే వచ్చే నెలలో పది రోజుల పాటు గ్రామాలు, వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాలు చేపట్టాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరగానే గతేడాది డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో ఆరు గ్యారెంటీ పథకాలకు ఒకే దరఖాస్తు రూపంలో స్వీకరించారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మీ, వంటగ్యాస్, రైతుభరోసా, కౌలురైతులు, ఇండ్లు, వ్యవసాయకూలీలు, 250గజాల ఇంటిస్థలాలు, ఉద్యమకారులు, గృహజ్యోతి, వికలాంగ పింఛన్లు, ఇతర పింఛన్ల కోసం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఇది వరకు ఉమ్మడి జిల్లాలో ఆయా పథకాల కోసం 8,92,507దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఆదిలాబాద్ జిల్లాలో 230255 దరఖాస్తులు రాగా నిర్మల్‌లో 243688, కుమురంభీం ఆసిఫాబాద్‌లో 163652, మంచిర్యాల జిల్లాలో 254912 దరఖాస్తులు వచ్చాయి. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేస్తుండగా.. మిగితా వాటి అమలు కోసం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

అనేక ఏండ్లకు మోక్షం..!

జిల్లాలో వేలాది మంది కుటుంబాలకు రేషన్‌కార్డులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ప్రభుత్వం రేషన్‌కార్డు ప్రతిపాదికన పథకాలు అమలు చేస్తుండటంతో అనేక మంది అర్హులైన పేదలు ఈ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన కొత్తలో తెలంగాణ పేరుమీద జారీ చేసిన అప్పటి ప్రభుత్వం తదనంతరం ఈ కార్డుల జారీని పూర్తిగా విస్మరించింది. జారీ చేస్తామని పలుమార్లు ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. దీంతో గత పదేండ్లుగా ఉమ్మడి కుటుంబాల నుంచి అనేక జంటలు విడిపోయి పిల్లలతో వేర్వేరుగా జీవనం సాగిస్తున్నారు. కానీ వీరికి రేషన్‌కార్డు లేకపోవడంతో ఆరోగ్యశ్రీ వంటి చికిత్సలు పక్కనపెడితే కనీసం రోజువారీగా తినే బియ్యం కూడా బయటి మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. తాజాగా కొత్త ప్రభుత్వం రేషన్‌కార్డుల జారీపై ప్రకటన చేయడంతో అర్హులైన అందరిలో ఆనందం వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన ప్రజాపాలనలో తెల్లకాగితాలపై సుమారు 25వేల మంది లబ్ధిదారులు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేయగా.. ఉమ్మడి జిల్లాలో ఈ సంఖ్య సుమారు 2లక్షల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం వీరంతా కొత్త రేషన్‌కార్డుల కోసం అధికారికంగా దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంటుంది. మరోపక్క ఇప్పటికే అనేక మంది ఆరోగ్యశ్రీ కార్డులు ఉండగా.. కొత్తగా ఆరోగ్యకార్డులు జారీ చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి సంబంధించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి ఆన్‌లైన్‌లో నమోదు చేయనుంది. వీటి ఆధారంగా అందరికి ఆరోగ్యకార్డులు జారీ చేయనుంది. దీంతో వైద్యపరంగా ఎవరికి ఏ అవసరం వచ్చినా సులువుగా చికిత్సలు తీసుకునే వెసులుబాటు కల్పించనుందని తెలుస్తోంది.



ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆసిఫాబాద్ కలెక్టర్, అదనపు కలెక్టర్(ఫైల్)



ఆసిఫాబాద్‌లో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు(ఫైల్)

ఇంకా ఆదేశాలు రాలేదు : వాజిద్‌అలీ, జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి, ఆదిలాబాద్


ప్రభుత్వం మరోసారి ప్రజాపాలన నిర్వహించి రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించనుందని తెలిసింది. కానీ అధికారికంగా తమకు ఇంకా ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటాం.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా

నవతెలంగాణ-దండేపల్లి

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో రూ.14లక్షలతో చేపట్టిన మరమ్మత్తుల పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న వసతి గృహాన్ని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. అనంతరం దండేపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి కళాశాల భవన నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణం కొరకు స్థలం లేకపోవడంతో పాఠశాల ఆవరణలోనే కళాశాల భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. వీలైనంత తొందరలో కళాశాల భవనం నిర్మాణ పనులు ప్రారంభించేలా చూస్తానని అన్నారు. రెబ్బనపల్లిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఒకే చోట నిర్మించేలా సంక్షేమ గృహాల ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు ఒకే చోట ఉండేలా సుమారు 30ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వీటిలో సుమారు 4000 మంది విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అందుగులపేట శివారులోని ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో రైస్‌మిల్ ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేశారు. నిర్మాణం తర్వాత మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్ కొనసాగుతుందన్నారు. అన్ని రంగాల అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రాములు, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, మండల విద్యాధికారి కాసుల రవీందర్, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యం

- పారిశుధ్యం నిర్వహణ నిరంతర ప్రక్రియ
- దోమలను నివారించేందుకు ఫాగింగ్ చేపడుతున్నాం
- జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యమని ఇందుకోసం నిరంతరం కృషిచేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత అన్నారు. పల్లెల్లో పారిశుధ్యం అనేది నిరంతర ప్రక్రియ అని.. గ్రామాల శుభ్రత కోసం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. పచ్చదనం-స్వచ్ఛదనంలో భాగంగా పల్లెల్లో ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టామని..మురుగుకాల్వలు, రోడ్లు, పబ్లిక్ ప్రాంతాలు, వాటర్ ట్యాంకులు తదితర వాటిని శుభ్రం చేయించినట్లు తెలిపారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో చేపడుతున్న పారిశుధ్య చర్యలపై ఆమె మాట్లాడారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా దోమలను నివారించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీతో పాటు 11, 21తేదీల్లో నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని సూచించాం. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛదనం- పచ్చదనం పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూనే ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే చేపడుతున్నాం. ఆయా కార్యక్రమాలను ఎంపీఓలు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేస్తున్నారు. ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయని వాటిని గ్రామాలకు జనాభా ప్రతిపాధికన అందించడంతో యుద్ధ ప్రతిపాధికన సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాం. ముఖ్యంగా గ్రామాల్లో ఇప్పటికే వైకుంఠదామాలు, స్మశానవాటికలు, డంపింగ్‌యార్డులు ఉండగా వాటి నిర్వహణ జరుగుతోంది. ముఖ్యంగా గ్రామాల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపడుతున్నామని ఈ పరికరం లేని గ్రామాల్లో సమీపంలోని పెద్ద పంచాయతీల నుంచి తీసుకుంటున్నారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి పనులు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీ ఓటరు జాబితాను పంచాయతీల వారీగా సిద్ధం చేసే పని జరుగుతోంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు.

లైబ్రరీని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు జిల్లా గ్రంథాలయంలో అవసరమైన ఏర్పాట్లు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం పట్టణంలోని లైబ్రరీని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ పీఓపీ ఊడిపోతోందని, డోర్లు, కిటికీలు సక్రమంగా లేవని, స్టడీ మెటీరియల్, కరెంట్ సమస్యలున్నాయని అభ్యర్థులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్థలం సరిపోవడం లేదని, కూర్చీలు కూడా లేవని తెలిపారు. కలెక్టర్ అభ్యర్థులను పలకరిస్తు సమస్యలతో పాటు ఏ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రతి నెల డీపీఓ నుంచి ప్రభుత్వ పరంగా అందించే సంచికలను సక్రమంగా పంపిణీ చేయాలని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నాలుగు నెలల కాలంలో గ్రూప్ 1, 2, 3 పరీక్షలున్నాయన్నారు. ఈ కాలం అభ్యర్థులకు ఎంతో కీలకమన్నారు. లైబ్రరీలో సమస్యలున్నట్టు గుర్తించామని, వాటిని దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. వెంటనే డోర్లు, కిటికీల మరమ్మత్తులతో పాటు మెయిన్ గేటు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందన్నారు. పరిశుభ్రత కూడా లేదని గుర్తించడం జరిగిందన్నారు. వారం రోజుల్లో వాటిని పూర్తి చేయకపోతే మరోసారి విజిట్‌లో చర్యలుంటాయని స్పష్టం చేశారు. అభ్యర్థులు కూడా కష్టపడి చదివి ప్రభుత్వ కొలువులు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా యంత్రాంగం తరపున కావాల్సిన సౌకర్యాలను కల్పించేలా తన వంతుగా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి, లైబ్రేరియన్లు శ్రీనివాస్, సతీష్, రికార్డ్ అసిస్టెంట్లు కిరణ్, వంశీ, హన్మంతు ఉన్నారు.

హైడ్రాను జిల్లాలకు విస్తరించాలి

నవతెలంగాణ-నస్పూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చేపట్టిన హైడ్రా కార్యక్రమాన్ని జిల్లాలకు విస్తరించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీపతి రాములు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఏవో రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూముల్లో కబ్జాదారులు పాగా వేశారని, చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. జిల్లాలో హైడ్రాను కొనసాగించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, క్యాతం రాజేష్, ఉప్పులేటి రవి, తలారి సమ్మయ్య, కుమ్మరి సతీష్, గురునాథం నరేందర్ గౌడ్, ఆవుల శ్రీధర్, దాసరి నరేందర్, కలవేన స్వామి పాల్గొన్నారు.

ఇటిక్యాల వాసి వసంత్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల వాసి అయిన వసంత్ సేన జేఎన్టీయూ నుండి కంప్యూటర్ సైన్స్ - ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ తీసుకున్నాడు. మల్లికార్జున్-ఆనంద దంపతులకు ఐదో సంతానమైన వసంత్ జేఎన్టీయూ హైదరాబాద్ నుండి 2024 ఆగస్టు 24న కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ డిగ్రీ పట్టా పొందాడు. ప్రొఫెసర్ పి.సమ్మలాల్ మార్గదర్శకత్వంలో పరిశోధన చేశాడు. 'ఏ గ్రాఫ్ బేస్డ్ ప్రీ డిక్షన్ మోడల్ ఫర్ లీకేజ్ డిటెక్షన్ లోకలైజేషన్ అండ్ కంజక్షన్ యూజింగ్ డీప్ లర్నింగ్ ఫ్రేమ్ వర్క్ ఇన్ స్మార్ట్ వాటర్ గ్రిడ్'పై పరిశోధన చేశాడు. ఏడో తరగతి వరకు ఇటిక్యాలలో, 8, 9 తరగతులు విజ్ఞాన్ పాఠశాలలో పూర్తి చేశాడు. పదవ తరగతి రవీంద్రభారతి హైస్కూల్లో పూర్తి చేశాడు. అనంతరం మంచిర్యాలలోని ఎంవిఎస్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. ఏజెడ్ సిఈటి నుండి బ్యాచిలర్ ఆఫ్ డిగ్రీ (బీటెక్) పొందాడు. జేఎన్టీయూ హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ(ఎంటెక్) పూర్తి చేశాడు. ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఆయన తన పిహెచ్‌డీ విజయవంతంగా పూర్తి చేశాడు. ఇకపై ఆధునిక సాంకేతికను ఉపయోగించి స్మార్ట్ వాటర్ గ్రిడ్‌లో డీప్ లర్నింగ్ అభివృద్ధి చేయడంపై పరిశోధన కొనసాగిస్తానని వసంత్ తెలిపాడు. భవిష్యత్తులో జల నిర్వహణ వ్యవస్థలలో అనేక అప్లికేషన్లకు శ్రమను తగ్గించే మార్గాలను చూపిస్తుందని పేర్కొన్నాడు. వసంత్ డాక్టరేట్ పొందడంపై తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు, స్నేహితులు, శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీఎంకు సమ్మె నోటీస్

లక్షెట్టిపేట : సమస్యల పరిష్కారానికి సీఐటీయు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టే సమ్మె నోటీస్‌ను మంగళవారం ఐకెపి విఓఏల ఆధ్వర్యంలో ఏపీఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, లచ్చన్న, లక్ష్మీరాజం, శేష, అనిత, లావణ్య వినోద పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | 28 ఆగస్టు, 2024 | www.navatelangana.com

స్వర్ణ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని స్వర్ణ ప్రాజెక్టు ఎగువ భాగాన కురుస్తున్న వర్షానికి 2వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు సామర్థ్యం 1183 అడగులకు గాను, 1183 పూర్తిస్థాయి అడుగులకు



చేరుకోవడంతో నీటి పారుదలశాఖ అధికారులు మంగళవారం ఉదయం ఒక గేటు ఎత్తి 2080 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అలాగే కుడి, ఎడుమ, మధ్య జౌలి నాలల ద్వారా 80 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. నదీ పరివాహక ప్రాంతం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

పారిశుధ్య లోపం లేకుండా చూడాలి

నవతెలంగాణ-బోథ్

గ్రామాల్లో పారిశుధ్య లోపం లేకుండా చూడాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కుచులాపూర్, బర్లగొంది, గ్రామపంచాయతీలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, మురుగు కాలువలు, పెంట కుప్పలు, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇంటి పరిసరాల చుట్టూ మురుగు నిల్వ ఉన్నట్లయితే దోమల అధికమై జ్వరాల బారిన పడే అవకాశాలు ఎక్కువ ఉంటాయని సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఓటరు జాబితా వార్డుల వారిగా తయారు చేయాలని, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఆదివాసుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నార్నూర్

ప్రభుత్వం ఆదివాసుల సమస్యలను పరిష్కరించాలని తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్ అన్నారు. మంగళవారం తల పెట్టిన ఏజెన్సీ బంద్‌లో భాగంగా మండల కేంద్రంలో గాంధీచౌక్ వద్ద ఆదివాసీ నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలస వచ్చిన లంబడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని జీఓ నెంబర్ 3 యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మండల కేంద్రంతో పాటు లోకారి(కె)లో సంపూర్ణంగా బంద్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు యూర్వేత రూపదేవ్, మడవి రూప దేవ్, శ్రీరాం, దౌలత్‌రావ్, సోము, కొడప జాకు, పూసం బాజీరావ్, మెస్రం దేవరావ్, సిడం నాగోరావ్, మోతీరాం పటేల్, సిడం అంబు ఉన్నారు.

రోడ్లపైకి పశువులను రాకుండా చూడాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పశువుల సంచారాన్ని అరికట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు సిరిసిల్ల భూమయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై, అలాగే ప్రధాన కూడళ్లలో కాలనీలలో పశువులు విచ్చలవిడిగా తిరుగుతుండటంతో ప్రజలు, పాఠశాల విద్యార్థులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. వీటికి తోడు కుక్కలు, కోతుల బెడద అధికంగా ఉందన్నారు. పిల్లలను పెద్దలను అని తేడా లేకుండా గాయపరుస్తున్నట్టు తెలిపారు. ఈ విషయంలో మీరు ప్రత్యేక చొరవ తీసుకొని, పశువుల నుంచి కోతుల నుంచి కుక్కల నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దుబ్బాక సుభాష్, సిరిసిల్ల భూమయ్య, చిట్టి రవి, మచ్చ గంగయ్య, కల్లేపల్లి రాజు, ఆరేపల్లి రవి, ముదుగు శ్రీను, నీదురు నరేష్ పాల్గొన్నారు.

ఆదివాసీ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఉట్నూర్

ఆదివాసీ సమస్యలను పరిష్కరించాలనీ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపూరావు అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ఐటీడీఏ వరకు ర్యాలీగా వెళ్లి, ఐటీడీఏ ముందర నిరసనలు తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తాని కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పుర్క బాపూరావు, పెందోర్ దీపక్‌లు మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వెంటనే ఐటీడీఏ స్పెషల్ డీఎస్సీని వేసి, పోస్టులను భర్తీ చేయలన్నారు. అలాగే జీఓ నెంబర్ మూడును యదావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జైవంతరావు, తిరుపతి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై స్టే కోరుతూ పిటిషన్ దాఖలు చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై స్టే పిటిషన్ దాఖలు చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే కోరుతూ తెలంగాణ ప్రభుత్వం తరుపున పిటిషన్ దాఖలు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. క్లిమిలేయర్ అమలు చేయడం ద్వారా ఎస్సీలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక బోగ్ భండార్ పూజలు

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని బాలాజీ గుట్టపై వెంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ విఠల్ బాలాజీ పూజలు చేసి భోగ్ భండార్ నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని సాగర్ సూపర్ మార్కెట్ యజమాని డి.గోవింద్ కుటుంబ సభ్యులు స్వామి వారికి మూడు కిలోల వెండి ఆభరణాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, సూర్‌సింగ్, పుష్కర్ జ్ఞానోబా, జేఏసీ మాజీ చైర్మెన్ రాథోడ్ ఉత్తం, ఫ్యాక్ ఇన్‌చార్జ్ చైర్మెన్ సురేష్ ఆడే, రాథోడ్ దత్తరాం, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, పేసా కోఆర్డినేటర్ రాథోడ్ సికిందర్, జాదవ్ బాలాజీ, చౌహాన్ బిక్కు, గజానంద్, బాలు, మోహన్, విలాస్, విశ్వనాథ్, అనిల్, మహేందర్, మురళి, డిగాంబర్ భక్తులు పాల్గొన్నారు.

చిన్నారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని అందునాయక్ తండా గ్రామానికి చెందిన వాగ్మారే దీక్ష ఇటీవల ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చి గుండె పోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చిన్నారులను బాలల సంరక్షణ కేంద్రానికి అప్పగించాలని, కుటుంబ సభ్యులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బాలల సంరక్షణ అధికారితో మాట్లాడి చిన్నారుల స్థితిగతులను వివరించారు. ఒక సంవత్సరం పాటు సంరక్షణ కేంద్రంలో ఉంచి చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందె విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇద్దరు చిన్నారులను బాలల సంరక్షణ కేంద్రానికి తీసుకెళ్లాలని, కుటుంబ సభ్యులతో పాటు అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనవంతుగా రూ.20వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట తహసీల్దార్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చోరీ కేసును చేదించిన పోలీసులు

నవతెలంగాణ-ముథోల్

మండలంలోని సాయిమాధవ్ నగర్‌లో గత మూడు రోజుల కింద జరిగిన దొంగతనం కేసును ముథోల్ పోలీసులు చేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముథోల్‌లోని సాయి మాధవ్ నగర్‌లో నివసిస్తున్న వెంకటేష్ ఇంటికి తాళం వేసి, ఈనెల 23న పెండ్లికి కుటుంబ సమేతంగా వెళ్లారు. మరుసాటి రోజు ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేరే తాళం వేసి ఉంది. దీంతో అనుమానం రావటంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న 7.5తులాల బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తికెళ్లారు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే సంఘటన స్థలాన్ని బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ పరిశీలించి, 48గంటల్లో కేసును చేదిస్తామని కుటుంబ సభ్యులకు, మీడియాకు తెలిపారు. ఎస్సై సాయికిరణ్ కేసుపై లోతుగా విచారణ జరపడంతో ఈ కేసు ను 48 గంటల్లో చేదించారు. కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ వివరాలు వెల్లడించారు. చోరికి గురైన 7.5తులాల బంగారం, సెల్ ఫోన్‌ను



నిందితుల నుంచి రికవరీ చేసినట్టు తెలిపారు. అయితే ఈ కేసులో చోరీ అయిన ఇంట్లో అద్దెకుంటున్నావారే ఈ దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధారణ అయిందన్నారు. అయితే నిందితులపై పూర్తి విచారణ తర్వాత నిందుతుల వివరాలు ప్రకటిస్తామన్నారు. నిందితులకు ఇంకేమైనా కేసులో ప్రమేయం ఉందన్న కోణంలో విచారణ జరుపుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కేసును చేదించిన ఎస్సై సాయికిరణ్, డబ్ల్యూపీసీ రాజమణిని అభినందించారు. వీరికి రివార్డు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇంట్లో అద్దెకుంటున్న వారి వివరాలు తెలుసుకున్న తర్వాతనే ఇంటి యాజమానులు గదులు అద్దెకి ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై సాయికిరణ్, ఏఎస్సై గంగారాం, హెడ్ కానిస్టేబుల్ రాజారాం, కానిస్టేబుల్ నరేందర్‌చారి, గణేష్ పాల్గొన్నారు.


చిరుత పిల్లల కలకలం



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని డోర్లి గ్రామ శివారు ప్రాంతంలోని కళ్లెం తిరుపతిరెడ్డి, నల్ల పద్మాకర్‌రెడ్డి పంట చేనులో మంగళవారం రెండు చిరుత పిల్లలు సోయ పంటలో సంచరించాయని వ్యవసాయ కూలీ కిరణ్ గ్రామస్తులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న తలమడుగు, డోర్లి గ్రామస్తులు, పంట చేనులోకి వెళ్లి చూడగా చిరుత పిల్లల జాడ కనబడలేదు. అక్కడక్కడ కాళ్ల ముద్రలు కనబడగా, వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా, బీట్ అధికారులు అమర్ సింగ్, కృష్ణ చిరుత పిల్లల సంచరించిన ప్రదేశాలను పరిశీలించి, ఇవి చిరుత పిల్లల కాళ్ల ముద్రలు కావని, అడవి పిల్లి కాళ్ల ముద్ర లని తెలిపారు. కిరణ్ మాత్రం చిరుత పిల్లలాగే రెండు పిల్లలు స్వయంగా చూసినట్లు ఆయన తెలిపారు. ఏమైనాప్పటికీ గత నెల రోజుల నుంచి తలమడుగు, కొత్తూరు, కుచులాపూర్ గ్రామానికి చెందిన రైతుల ఎద్దుతో పాటు నాలుగు మేకలను కొత్తూరు చెరువు ప్రాంతంలో దాడి చేయడంతో మరణించాయి. అదేవిధంగా కప్పరిదేవి, గ్రామ సమీపాన గల గుట్ట వద్ద నెల రోజుల క్రితం రెండు చిరుతపులలో కనిపించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలకు విద్యుత్ వైర్లు గాని ప్రమాదకరంగా ఉండే వస్తువులను వాడరాదని తెలిపారు. వన్య ప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టకుండా, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

తెలుగు రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా విద్యాశాఖ, రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన తెలుగు రిసోర్స్ పర్సన్‌లకు ఫౌండేషన్ లిటరసీ అనే అంశంపై 2రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం మారుతి ఇన్ హోటల్‌లో డీఈఓ డా.రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఫౌండేషన్ లిటరసీ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. అందుకు వివిధ రకాల కథల పుస్తకాలను అందిస్తూ, సహకరిస్తుందని తెలిపారు. ఫౌండేషన్ లిటరసీలో భాగంగా రిసోర్స్ పర్సన్‌లు అందించిన శిక్షణను మండల స్థాయిలో ఉపాధ్యాయుల అందరికీ శిక్షణ అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వి. నర్సయ్య, మాట్లాడుతూ పాఠశాలకు ప్రభుత్వం రూమ్ టు రీడ్ వారు అందించిన అభ్యాసనా పుస్తకాలను, గ్రంథాలయ పుస్తకాలను, డీకోడబుల్ పుస్తకాలను, ఇతర బోధనాభ్యాసన సామాగ్రిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి, మంచి ఫలితాలను సాధించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్‌లుగా ఎల్లన్న, ఎస్.సంగీత వ్యవహరించారు. రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ జిల్లా ఇన్‌చార్జి గోనే, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న 15 మంది అరెస్ట్

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని నగర్ గ్రామ శివారులో పేకాటాడుతున్న పదిహేను మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. పక్క సమాచారం మేరకు మంగళవారం నగర్ గ్రామ శివారులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, రహస్యంగా పేకాటాడుతున్న పదిహేను మందిని పట్టుకొని, వారి దగ్గరి నుంచి రూ.6,440 నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

డ్రగ్స్ సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలి

నవతెలంగాణ-బోథ్

విద్యార్థిని, విద్యార్థులు డ్రగ్స్ సైబర్ క్రైమ్ దూరంగా ఉంటూ వాటి బారిన పడకుండా ఉండాలని సీఐ రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాలలో సీఐ రమేష్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో డ్రగ్స్ సైబర్ క్రైమ్ బారినపడి పడి మోసపోతున్నారని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడకుండా, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డ్రగ్స్ బారినపడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. అలాగే సైబర్ క్రైమ్ మోసాలకు పడకుండా ఫోన్‌లో వాట్సాప్‌లో లింకులు పెట్టడం జరుగుతుందన్నారు. మెసేజ్ లింకులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు చదువుపై ఏకగ్రత ఉంచి మంచి చదువులు చదివి, ఉద్యోగాలు పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రమేష్, హెడ్ కానిస్టేబుల్ పవార్ విఠల్, నరేష్, లెక్చరర్లు పోలీస్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని నర్సాపూర్(బి) గ్రామపంచాయతీ పరిధిలోని పెందుర్ గూడా గ్రామంలో రూ.15లక్షల నిధులతో రాయిసెంటర్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ముందుగా హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, ఎమ్మెల్యే మాట్లాడారు. 9తెగల ఆదివాసులకు రాయిసెంటర్ అనేది న్యాయస్థానమన్నారు. సమస్త సమస్యలకు రాయిసెంటర్ సార్మెడీలు ఆధ్వర్యంలో అందరికీ సమాన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయిసెంటర్ సార్మేడీలు, పటేల్లు, మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కడెం

ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను మంగళవారం అంబారిపేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రేంకాల శ్రీనివాస్, మానవసేవే మాధవసేవ స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకులు షెట్‌పెల్లి మహేందర్, కాంగ్రెస్ గ్రామ నాయకులు కొప్పుల రమేష్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్‌లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. మంగళవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివరాల ప్రకారం 26న ముందస్తు విశ్వాసనీయ సమాచారం ప్రకారం, ఎస్సై సి.అశోక్, వారి సిబ్బంది కలిసి నిర్మల్‌లోని బస్టాండ్‌లో షేక్ అమెర్ అనే వ్యక్తి తన కస్టమర్‌లకు అమ్ముతున్నాడని తెలుసుకున్నారు. సాయంత్రం షేక్ అమెర్ సోహెల్‌ను బస్సు స్టాండ్ వద్ద అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 180 గ్రాముల గంజాయిని, స్వాదీన పర్చుకున్నారు. మంగళవారం రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ తెలిపారు. నిర్మల్ జిల్లాలో ఎవరైనా గంజాయి అమ్మితే వెంటనే పోలీస్‌లకు తెలుపాలన్నారు.

అన్నాభావు సాఠే అడుగుజాడల్లో నడువాలి



నవతెలంగాణ-నార్నూర్

అన్నాభావు సాఠే అడుగుజాడల్లో నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని, అన్నాభావు సాఠే జిల్లా నాయకులు కాంబ్లె ఉద్ధవ్, మండల నాయకులు పల్మటే కిరణ్, రచయిత రాథోడ్ శ్రావణ్ అన్నారు. మంగళవారం గాదిగూడ మండలంలోని కొలామా నార్నూర్ మండలంలోని సోనాపూర్ గ్రామంలో వేర్వేరుగా నిర్వహించిన అన్నాభావు సాఠే జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా దళిత నాయకులు గ్రామస్తులతో కలిసి సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బట్లాడే సూర్యకాంత్, గాయక్వాడ్ మారుతి, మాజీ ఉప సర్పంచ్ రావ్‌సాబ్, బాబు, జి.దుత్రాజ్, బేతాల్‌గూడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జాదవ్ సుజాత పరమేశ్వర్, గ్రామపెద్దలు జాదవ్ కిషన్‌సింగ్, సోహన్ సింగ్, వసంత్ సింగ్, పరశురామ్, అంబారావ్, రాథోడ్ మెర్ సింగ్, రంగారావు, తానాజీ, శ్రీనివాస్, రవీందర్, సంజయ్, దత్త, శ్యాంరావ్, సాహెబ్ రావ్, రామేశ్వర్, జైపాల్, వత్సలబాయి, దివ్యారాణి ఉన్నారు.

తీజ్ ఉత్సవాల్లో ఆడిపాడిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని హర్యాపూర్ తండా, సకారాంతండా, ఈశ్వర్‌నగర్ గ్రామాల్లో బంజారా, మథురా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు సంప్రదాయాల నృత్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్, రామారావు మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బంజారా పెద్దలతో, యువతులతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేసి ఆడి పాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బంజారా, మథురాల సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని పేర్కొన్నారు. నవధాన్యాలను 9రోజుల పాటు పెళ్లి కానీ యువతులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తరతరాలుగా వస్తున్న ఆచారమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని, గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా, మథురా సమాజం ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షులుగా పవార్ రాజేష్

నవతెలంగాణ-సారంగాపూర్

సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన పవార్ రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా జాదవ్ శంకర్‌ను రాష్ట్ర కమిటీ నియమించింది. ఈ సందర్భంగా పవార్ రాజేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్‌కు, రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా బంజారా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారంతో పాటు బంజారా హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని వెల్లడించారు.

విద్యుద్ఘాతంలో బర్రె మృతి

నవతెలంగాణ-వాంకిడి



మండల కేంద్రంలోని 363 హైవే ప్రక్కన గల ట్రాన్స్‌ఫార్మర్‌కు ప్రమాదవశాత్తు తగిలి బర్రె మృతి చెందింది. మండల కేంద్రానికి చెందిన కిశన్‌కార్ లక్ష్మణ్ బర్రె మేత మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి చనిపోయింది. అధికారులకు తమకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతోనే తన బర్రె మృతిచెందిందని, ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద స్థానిక విద్యుత్ శాఖ అధికారులు కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని జనకాపూర్ సబ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్‌ను వేధిస్తున్న ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు. ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలితో కలిసి జిల్లా వైద్యాధికారి తుకారం భట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్‌ను సెంటర్‌కు రావద్దని ఏఎన్ఎం వేధిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆమె మానసికంగా కృంగిపోయి బీపీకి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని కోరినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప పాల్గొన్నారు.

నేటి చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న వీఓఏలు సమస్యల పరిష్కరంలో అలసత్వాన్ని బుధవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. మంగళవారం మండల ఐకేపీ వీఓఏ మండల కమిటీ సమావేశాన్ని మండల అధ్యక్షుడు సతీష్ అధ్యక్షతన సాయి బాబా గుడి ఆవరణలో నిర్వహించారు. సమావేశానికి ఐకేపీ వీఓఏ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతితో కలిసి వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కలెక్టరేట్ ఎదుట ధర్నాను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని వీఓఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జయంత్, దస్రు, దామోదర్, అనిల్ కుమార్, స్వప్న, పద్మా, అంబావతి పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండలంలోని ఐకేపీ కార్యాలయంలోని వీఓఏ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి అధ్యక్షతన మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల కృష్ణమాచారి హాజరయ్యారు. ఈనెల 28న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలన్నారు. అనంతరం యూనియన్ మండల కమిటి పున:నిర్మాణం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులుగా పెద్దల సంతోష్, కార్యదర్శిగా మడావి సుజాత, ఉపాధ్యక్షులుగా తొర్రెం శ్యాంసుందర్, సహాయక కార్యదర్శిగా ముంజం కేశవ్, కోశాధికారిగా కొరెత జయసుధ, గౌరవ అధ్యక్షులుగా పొట్టే విలాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



నవతెలంగాణ-వాంకిడి

వ్యాధులు ప్రబలకుండ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ అన్నారు.కేజీబీవీ పాఠశాలలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 81 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న ఇద్దరి విద్యార్థుల రక్తనమూనాలు సేకరించారు. రక్తహీనత అనుమానిత నలుగురు విద్యార్థుల రక్తనమూనాలు సేకరించి ప్రభుత్వ ఆస్పత్రికి పంపించారు. అనంతరం ఆరోగ్యం, విద్యపై విద్యార్థులకు అవగాహ కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు జీవిత, శారద, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడిగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన బాధితుడు గోలేటి మారుతి భార్య గోలేటి శారద, కూతురు అనూషలకు సాంస్కృతిక సారథి సంస్థ మంజూరు అయిన రూ.ఐదు లక్షల 36వేల చెక్కును కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ, రాష్ట్ర అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను కళా జాత ద్వారా ప్రజలలోకి తీసుకువెళ్లడంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. గోలేటి మారుతి సారధి కళాకారుడిగా విధులు నిర్వహిస్తూ గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ సాంస్కృతిక సారధి సంస్థ వారిచే చెక్కు మంజూరైందన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి యాట్ల సంపత్ కుమార్ పాల్గొన్నారు.

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా రూప్‌లాల్ నాయక్

నవతెలంగాణ-కెరమెరి

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా రూప్‌లాల్ నాయక్ నియమయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సేవాలాల్ సేన రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మండలంలోని జన్కాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ రూప్‌లాల్ నాయక్‌ను జిల్లా అధ్యక్షుడుగా, మండల అధ్యక్షుడుగా బోరిలాల్ గూడకు చెందిన రమేష్ నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబు నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూప్‌లాల్ నాయక్, రమేష్‌ని శాలువతో సన్మానించి అభినందించారు. లంబాడీ ప్రజల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు.



తుడుందెబ్బ ఏజెన్సీ బంద్ సక్సెస్



చింతలమానేపల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న తుడుం దెబ్బ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఏజెన్సీ ప్రాంత ప్రజల పరిరక్షణకు ఉన్న పెసా చట్టం, జీఓ నెంబర్ 3, 1/70 చట్టంతో పాటు, లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘమైన తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇచ్చిన ఏజెన్సీ బంద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో విజయవంతమైంది. జిల్లాలోని ఏజెన్సీ మండలాలైన తిర్యాణి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, వాంకిడి మండలాల్లో బంద్ ప్రభావం కనిపించింది. తుడుం దెబ్బ నాయకులు ఆయా మండలాల్లో రాస్తారోకోలు నిర్వహించారు.

పోలీసుల పట్టిష్ట బందోబస్తు

తుడుం దెబ్బ ఇచ్చిన బంధు పిలుపు నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ సదయ్య నేతృత్వంలో వాంకిడి, రెబ్బెన, జైనూర్ సీఐలు చిట్టిబాబు, రమేష్‌ల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుండే ఎక్కడికక్కడ పోలీసులు కనిపించారు.

తిర్యాణి : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మండలంలో బందు విజయవంతమైంది. బందులో భాగంగా మండలకేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు దుకాణ సముదాయాలు, హోటళ్లు మూయించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు గెడం సుభాష్, గొడం భగవంత్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

వాంకిడి : తుడుందెబ్బ ఆధ్వర్యంలో మంగళవారం ఏజెన్సీ బంద్ విజయవంతం అయింది. మండల కేంద్రంలో ఉదయం నుండే వ్యాపార సమముదాయాలు, పాన్‌షాపులు, హోటళ్లు, కిరాణ దుకాణాలు బంద్ పాటించారు. దీనికి సహకరించిన వ్యాపారస్తులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.

కౌటాల : ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ పిలుపు మేరకు ఏజెన్సీ బంద్ మండలంలో మంగళవారం విజయవంతం అయింది. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, కొలవార్ జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు, జిల్లా ఉపాధ్యక్షులు టేకం సురేష్, మాజీ సర్పంచ్లు కుర్మ రాజు, ఆత్రం సత్తయ్య, సోల్ల బాపు, ఆదివాసీ సంఘాల నాయకులు అశోక్, సత్తన్న విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో మంగళవారం తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఏజెన్సీ బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. వ్యాపార సంస్థ తుడుం దెబ్బ నాయకులు బంద్ చేయించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు కడప శంకర్, కోరితే తిరుపతి, పొల్కా వెంకటేష్, రమేష్, పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కెరమెరి : తుడుందెబ్బ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఎలాంటి ఘటనలు జరకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మార్కెట్ సముదాయాలు, కిరాణా దుకాణాలు, హోటళ్ల బంద్ పాటించాయి. ఆటోలు, ఇతర వాహనాలు యధావిధిగా రాకపోకలు కొనసాగాయి.

చింతలమానేపల్లి : ఆదివాసీల సమస్యల సాధన కోసం నిర్వహించిన ఏజెన్సీ బంద్ మంగళవారం మండలంలో ప్రశాంతంగా జరిగింది. ఆదివాసీ సంఘాల నాయకులు బైక్‌ల ర్యాలీ నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కొలవర్ మండల అధ్యక్షుడు బుర్రి నీలయ్యా, ఆదివాసీ నాయకులు మేకల పనేందర్, ప్రసాద్, కిష్టయ్య, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కౌటాల



బెజ్జూర్



కెరమెరి



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
- గిరిజన ఆశ్రమ బాలిక వసతి గృహ సందర్శన
- కెరమెరి కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్



వాంకిడి : విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

నవతెలంగాణ-వాంకిడి

వసతి గృహల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ చదువు ఎలా చెపుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, వంటగది, భోజనాలు మెనూ ప్రకారం పెడుతున్నారా, పాఠశాలలో ఉపాధ్యాయులు సరిపడా ఉన్నారా లేదా, సమయానికి వస్తున్నారా లేదా అని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి భోజనం గురించి అడిగారు. వసతిగృహంలోని మురుగు కాలువలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సిబ్బంది, అధికారులకు హెచ్చరించారు. ఆయనతో పాటు తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీఓ నజ్రుత్ ఉల్లాఖాన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కెరమెరి : విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం మండలంలోని మోడీ కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనశాల, నిత్యావసర సరుకుల గోదాం, రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం నాణ్యమైన సరుకులు, తాజా కూరగాయలను భోజనం తయారీకి వినియోగించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సురక్షిత తాగునీరు అందించే విధంగా ఆర్ఓ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా పని చేసేలా చూడాలన్నారు. వసతి గృహాల్లో సిబ్బంది నియామకంలో ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాణ్యమైన సరుకులు, కూరగాయల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. వర్షాకాల సీజనల్ వ్యాధుల నియంత్రణపై వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, ఎంపీడీఓ మహమ్మద్ అంజద్ పాషా, ఐటీడీఏ ఏఈ నజీముద్దీన్, కేజీబీవీ ఎస్ఓ మీనా, ఆత్రం లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.



కెరమెరి : కేజీబీవీలో వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ దీపక్

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్
- నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా



డిపో ఎదుట గేట్ ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేదంటే బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. మంగళవారం ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు ఆర్టీసీ జేఏసీ అధ్యక్షుడు దివాకర్ అధ్యక్షతన నల్ల బ్యాడ్జీలు ధరించి గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు. 2013కు సంబంధించిన బాండ్ల డబ్బులను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలను, డీఏలను వెంటనే ఇవ్వాలన్నారు. వెల్ఫేర్ బోర్డులను రద్దుచేసి ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలని, ఆర్టీసీలో ఎన్నికలను నిర్వహించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కొత్త బస్సులు కొనుగోలు చేయాలని ఆర్టీసీ ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని, డీజిల్‌పై పెరుగుతున్న భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. డ్రైవర్ కండక్టర్లపై కేఎంపీఎల్, ఈపీకే వేధింపులు మానాలని, కార్మికులపై అధికారుల వేధింపులను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటలలోపు డ్యూటీ అయిపోయే విధంగా డ్యూటీ ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు అక్రమంగా సస్పెండ్ చేసిన వారితో పాటు సర్వీస్ నుండి తొలగించిన వారిని తిరిగి తీసుకోవాలన్నారు. 2019 సంవత్సరం సమ్మె కాలంలో ఉద్యోగులపై నమోదైన పోలీస్ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. హైర్ బస్ డ్రైవర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు మోహన్ బాబు, లక్ష్మణ్, ఎజాజ్, అలీ, అశోక్, భారతి, గోవిందు, తులసిరామ్, రవి, డేవిడ్, రమేష్, గోపి, సురేష్, సులేమను, నర్సయ్య పాల్గొన్నారు.

తండ్రిలా కాదు.. అధికారిలా

- కూతురు చదువే అంగన్‌వాడీని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తన కూతురు చదువుతున్న కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మిషన్ శక్తి కింద ఏర్పాటు చేసిన శిశు విహార్ అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సందర్శించారు. తండ్రిలా కాకుండా అధికారి హోదాలో కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువిహార్ కేంద్రంలో 1 నుండి 5 సంవత్సరాల వయసు గల ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతరుల పిల్లల సంరక్షణపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పిల్లలకు సకాలంలో పౌష్టిక ఆహారం, కోడిగుడ్లు, మురుకులు వంటివి అందిస్తామన్నారు. ఆట-పాటలు, బొమ్మలతో చదువు నేర్పిస్తూ ప్రాథమిక విద్యను అందిస్తున్నారని తెలిపారు. తన కూతురు శిశువిహార్ కేంద్రంలో చదువుకోవడం సంతోషంగా ఉందన్నారు. పిల్లల సంరక్షణపై పలు సూచనలు, సలహాలు చేశారు.

కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కార్మికుల వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ప్రతిపాదనను విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్‌తో కలిసి కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2007లో కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా 11 రకాల సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రస్తుతం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని ఆశగా ఎదురుచూసిన ఇన్సూరెన్స్ కంపెనీలకు సంక్షేమ పథకాలు అప్పగించేలా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను ఇష్టారాజ్యాంగ ఖర్చు పెట్టిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ నియమించి కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూడల అశోక్, మండల కార్యదర్శి ధర్మాయి రవి, మండల కోశాధికారి పులగం సదయ్య, మండల ఉపాధ్యక్షుడు పోల్కర్ రామచందర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై కమలాకర్ అన్నారు. మంగళవారం పోలీసు స్టేషన్ ఆవరణలో ఆటో యజమానులు, డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలను పాటించినప్పుడే కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆటో డ్రైవర్ పరిమితి మించి ప్రయాలను ఎక్కించుకోవద్దన్నారు. వాహనాలకు సరియైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. అభయ వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ అవగాహనలో పోలీస్ సిబ్బంది ఆటో యజమానులు డ్రైవర్లు ఉన్నారు.

హక్కుల కోసం కలిసి పోరాడుదాం

- జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వరరావు

నవతెలంగాణ-దహెగాం

యాదవుల హక్కుల కోసం కలిసి పోరాడుదామని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగేలా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలో యాదవ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా బొల్లె బోయిన రవికుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా చేన్న బోయిన లింగమూర్తి యాదవ్, చరణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చెన్న బోయిన చంద్రు, కోశాధికారిగా గొట్ల మల్లేష్ యాదవ్, యూత్ అధ్యక్షులుగా గొట్ల తిరుపతి యాదవ్, యూత్ ఉపాధ్యక్షులుగా కుర్ర సతీష్ యాదవ్, మేకల శ్రీనివాస్, యూత్ జనరల్ సెక్రటరీగా ఏమో తిరుపతి యాదవ్, యూత్ కోశాధికారిగా జంగిటి రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొంకూర్ సాగర్, సలహాదారుడిగా ఎగే రమేష్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్కం విలాస్, యూత్ కోశాధికారిగా చెన్న బోయిన మల్లేష్‌లతో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



జాతీయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-జైపూర్



మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన చిప్పకుర్తి శ్రీనివాస్ నందమూరి తారక రామారావు జాతీయ అవార్డు-2024 అందుకున్నారు. మదర్ థెరిస్సా సర్వీస్ సొసైటీ 2వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడలో అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. కుందారం గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ ద్వార చిత్రకళా రంగానికి తనదైన శైలిలో సేవలందిస్తూ ఎంతో మందికి చిత్ర లేకనంలో శిక్షణ ఇస్తున్నారు. శ్రీనివాస్‌ను అవార్డుతో సత్కరించిన సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్‌తో పాటు పలువురు శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించినట్లు తెలిపారు. అదే విధంగా చిత్రకళాకారుడిగా అవార్డులు, సన్మానాలు, సత్కారాలు అందుకుంటున్న శ్రీనివాస్‌కు మంచిర్యాల జిల్లా ఆర్టిస్టులు అభినందనలు తెలిపారు

బదిలీపై వెళ్తున్న సేఫ్టీ అధికారికి సన్మానం

నవతెలంగాణ-కాసిపేట



మందమర్రి ఏరియా కాసిపేట గనిలో విధులు నిర్వహించి రామగుండం ఆండ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌కు బదిలీపై వెళ్తున్న సేఫ్టీ ఆఫీసర్ సునీల్ కుమార్‌ను గని అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సునీల్ కుమార్‌కు గజమాలతో, శాలవాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఇన్‌చార్జి చిప్ప నర్సయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి, పిట్ కార్యదర్శి మీనుగు నారాయణ, ఎస్ నాగేశ్వరరావు, చిప్పరి శ్రీహరి, గని మేనేజర్ భూ శంకరయ్య, డిప్యూటీ మేనేజర్ నిఖిల్, వెల్ఫేర్ ఆఫీసర్ జీషా, బన్న లక్ష్మణ్ దాస్, టీబీజీకేఎస్ నాయకులు వొడ్నాల రాజన్న, బైరి శంకర్, సొల్లంగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ప్రజా శ్రేయస్సే పరమావదిగా పనిచేశారు'



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీలు కోఆప్షన్ సభ్యులు ప్రజా సేవే పరమావధిగా పని చేశారని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసెట్టి లక్ష్మణ్, గోపి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ఆర్ఎస్ గార్డెన్‌లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ అధికారులుగా అవార్డు తీసుకున్న ఎఫ్ఆర్ఓ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను, మండలలోని పదవీ కాలం పూర్తి చేసుకున్న ప్రజా ప్రతినిధులకు శాలువాతో సన్మానించారు. అనంతరం వారికి మున్నూరు కాపు సంఘం షీల్డ్‌ను అందజేశారు. కాపు కులస్తులు అంటేనే గ్రామాలకు కాపుగా ఉండి అందరికీ అన్నం పెట్టే వారన్నారు. అలాంటి సంఘాన్ని బలోపేతం చేయడానికి కాపు సంఘ నాయకులు కృషి చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు సంఘం కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్‌రావు, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, ఎఫ్ఆర్ఓ ఆఫీసుద్దీన్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రియాజుద్దీన్ సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు జాడి గంగాధర్, బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన రావు, పట్టణ అధ్యక్షుడు లెక్కల మల్లయ్య, మున్నూరు కాపు సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కొంతం శంకరయ్య పాల్గొన్నారు.

నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆస్పత్రి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు సూచించారు. మంగళవారం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంటన అదనపు కలెక్టర్ మోతిలాల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మండల అధ్యక్షుడు పింగిలి రమేష్ ఉన్నారు.

పీఆర్టీయూటీఎస్ జిల్లా కార్యవర్గంలో పలువురికి చోటు

నవతెలంగాణ-దండేపల్లి

పీఆర్టీయూటీఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక నిర్వహించగా ఆ కార్యవర్గంలో మండల ఉపాధ్యాయులకు చోటు దక్కింది. జిల్లా ఉపాధ్యక్షులుగా గుదిరేవు పాఠశాలకు చెందిన కర్నె నరేందర్, ఆదర్శ పాఠశాలకు చెందిన దుర్గం మహేశ్వర్, గూడెం ఉన్నత పాఠశాల చెందిన మల్లారు వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా తనుగుల రాజమౌళి, సురేందర్, రాచకొండ శ్రీనివాస్, షరీఫ్‌ఉద్దీన్, గఫూర్లు ఎన్నికయ్యారు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గంలో మండల ఉపాధ్యాయులకు చోటు దక్కడం పట్ల మండల అధ్యక్ష కార్యదర్శులు రావణవేని రవి, మల్యాల మల్లేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ బీఏ, బీఎడ్‌ల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-లక్షెట్టిపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమీకృత బీఏ, బీఎడ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహాత్మా సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌టీఏ పరీక్ష ద్వారా ఈ కోర్సుకి అర్హత సాధించిన విద్యార్థినీ విద్యార్థులు మొదటి విడత ప్రవేశాలకు ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 4 వరకు కళాశాల అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోగలరని కోర్సు సమన్వయకర్త డాక్టర్ పి చంద్రశేఖర్ తెలిపారు.

పీఎం జన్మన్ కార్యక్రమాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

పీఎం జన్మన్ కార్యక్రమాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి, ఎంపీడీఓ శశికళ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పీవీటీజీల అభివృద్ధి కోసం పీఎం జన్మన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పుట్టి గూడా వీబీ కాలనీలకు చెందిన గిరిజనులకు ఆధార్ కార్డు అప్డేషన్, కులం, నివాసం సర్టిఫికెట్ దరఖాస్తు, జన్ ధన్ ఖాతాలు ఓపెన్ చేశారు. కేంద్రం పీవీటీజీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

గెలుపొందిన సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వాలి

నవతెలంగాణ-మందమర్రి





సింగరేణి ఎన్నికల్లో గెలిచిన సంఘంకు గుర్తింపు పత్రం ఇచ్చి కార్మిక సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం కేకే-5 గని మేనేజర్‌కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గెలిచిన సంఘానికి ఇప్పటివరకు గుర్తింపు పత్రం ఇవ్వలేదని చెబుతుంది కానీ ఎందుకు ఇవ్వడం లేదో కార్మికులకు చెప్పాలని డిమాండ్ చేశారు. గుర్తింపు పత్రం లేకుండా సేఫ్టీ సమావేశాలకు, ఇతర సమావేశాలకు యాజమాన్యం ఎందుకు పిలుస్తుందో కార్మికులకు తెలుపాలని అన్నారు. గుర్తింపు పత్రం లేకపోవడం వల్ల కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉంటున్నాయని గుర్తింపు పత్రం ఇచ్చేఅంతవరకు అన్ని యూనియన్లతో సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా గత ఆర్థిక సంవత్సరం లాభాలు వెంటనే ప్రకటించి 35 శాతం వాటా ఇవ్వాలని మస్టర్లు నిండిన కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సీఎంపీఎఫ్ ఆన్‌లైన్‌లో ఉన్న తప్పులను సరిచేసి వెంటనే చిట్టీలు ఇవ్వాలని, 2011లో ఒప్పందమైన అలవెన్స్‌లపై ఐటీ మాఫీ ఒప్పందాన్ని సింగరేణి కార్మికులకు అమలు చేయాలని కోరారు. ఈ శుక్రవారం జీఎం కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ చీకటి వంశీ, కలువల శ్రీనివాస్, దుర్గం రాంబాబు, భేతి భరత్ పాల్గొన్నారు.

మార్చిలోగా నిర్మాణం పూర్తి కావాలి

- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు

నవతెలంగాణ-హాజీపూర్



మార్చ్ నెలాఖరు వరకు మెడికల్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణం పూర్తి కావాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం గుడిపేట్‌లో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల పనులను ఆయన పరిశీలించారు. దొనబండలో 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను రాజులు చేసే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దళారి వ్యవస్థ లేకుండానే రైతుకు ధాన్యాన్ని అమ్ముకునే ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్ ఏర్పాటు, 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోధాములు నిర్మించనున్నట్లు తెలిపారు.గోదాములో నిల్వ చేసిన ధాన్యానికి రుణ సదుపాయంతో పాటు, ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రూ.వంద కోట్ల వ్యయంతో ఫిష్ ప్రొడక్షన్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ కూడా హాజీపూర్ మండలంలోనే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవో రాములు, డీఆర్డీఓ కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, విద్యుత్ శాఖ ఏడీ రాజశేఖర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మధుసూదన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట రవి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, రాజమౌళి, శ్రీనివాస్, బాలరాజు, డేగ బాపు, చింతపండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల బంద్ విజయవంతం



నవతెలంగాణ-దండేపల్లి

లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ఏజెన్సీ గ్రామాల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కనక జంగం, రాష్ట్ర నాయకులు తొడసం జంగు మాట్లాడులూ ఏజెన్సీ గ్రామాలైన దండేపల్లి, తాళ్లపేట, ముత్యంపేట, గూడెం గ్రామాలలో ఆదివాసి చట్టాల అమలు కొరకు ఆదివాసి గిరిజన సంఘాల పిలుపుమేరకు బంద్ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. అడ్డదారిలో ఎస్టీ జాబితాలో చేరిన లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని, గిరిజన బెటాలియన్ ఏర్పాటు చేయాలని, పోడు భూములతో పాటు ఆదివాసులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వర్షాకాలంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి పీసా, 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జంగు రాయి సిడం సెంటర్ జిల్లా అధ్యక్షుడు రామ్ పటేల్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆదివాసీ సంఘాల నాయకులు బాపు, ఎల్లయ్య, సోము, తత్ర అర్జున్, భీమ్‌రావు, హనుమంతు, వెంకటేష్, శంకర్, పున్నం, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల వివరాలను పర్సనల్ రికార్డులో పొందుపర్చాలి

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన అన్ని అంశాలను ఎంప్లాయ్ పర్సనల్ రికార్డులలో పొందుపరచాలని జీఎం పర్సనల్ దీక్షితులు అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి, ఎస్టీపీపీ ఏరియాలలోని పర్సనల్ విభాగ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం దీక్షితులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు అందవలసిన ఫలాలను అందించడంలో పర్సనల్ విభాగ అధికారులు ముందుండాలని, ఉద్యోగులు పదవి విరమణ తర్వాత పొందవలసిన అన్ని సదుపాయాలను వీలైనంత త్వరగా అందించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి ప్రణాళిక వేసుకొని దానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన అంశములను వారి హాజరు విధానాన్ని ఆన్‌లైన్ ద్వారా వేయాలని దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే ఉద్యోగులు ఎవరైనా గైర్హాజరు ఎక్కువగా ఉన్నప్పుడు వారిని, వారి కుటుంబ సభ్యులతో ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించి విధులకు హాజరయ్యే విధంగా పర్సనల్ అధికారులు కృషి చేయాలని సూచించారు. కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అరవింద రావు, మందమర్రి, బెల్లంపల్లి పర్సనల్ మేనేజర్లు శ్యాం సుందర్, తిరుపతి, ఎస్టీపీపీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్ పాల్గొన్నారు.

పదవి విరమణ పొందనున్న అధికారికి సన్మానం

నవతెలంగాణ-నస్పూర్



జనరల్ మేనేజర్ పర్సనల్ (ఐఆర్ అండ్ పీఎం) పనిచేసి ఆగస్టు 31న పదవి విరమణ పొందుతున్న దీక్షితులును శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో 34 సంవత్సరాల 5 నెలల సుదీర్ఘ కాలం సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న దీక్షితులు అభినందనీయులని, సింగరేణి సంస్థ అభివృద్ధిలో తమ వంతు కృషి చేశారని కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, ఏజెంట్లు గోపాల్ సింగ్, రాముడు, డీవై సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీజీఎం ఐఈడీ చిరంజీవులు పాల్గొన్నారు.

నేతకాని సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జన్నారం

నేతకాని సంక్షేమ సమితి మురిమడుగు గ్రామ కమిటీని మంగళవారం ఆ సంఘం రాష్ట్ర నాయకులు గొర్లకుంట ప్రభుదాస్, తాళ్లపల్లి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తోంగూరి గంగయ్య, అధ్యక్షుడిగా కొండగుర్ల కాంతయ్య, ఉపాధ్యక్షుడిగా జాడి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా ఇందన్‌పల్లి రాయలింగు, సంయుక్త కార్యదర్శులుగా ఇంధన్‌పల్లి శ్రీనివాస్, ఇందన్‌పల్లి రాజేశ్, కోశాధికారిగా జాడి వంశీ, ప్రచార కార్యదర్శిగా జాడి రాయలింగును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా రాజన్న గంగన్న పెద్దలు సలహాదారులుగా జాడి రాజేశ్వర్, శ్రీనివాస్, రత్నం మాణిక్యం, చిన్న రాజం, శంకర్ బాణాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం మండల అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, రాష్ట్ర నాయకులు జాడి గంగాధర్, మల్లయ్య అమృత రావు, నందయ్య పాల్గొన్నారు.

ఆర్కె-7 గని మేనేజర్‌ను సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు



నవతెలంగాణ-నస్పూర్

ఆర్కే-7 గనికి మేనేజర్‌గా బదిలీపై వచ్చిన తిరుపతిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఫిట్ కమిటీ నాయకులను పరిచయం చేశారు. గని మేనేజర్ రక్షణతో కూడిన ఉత్పత్తిని తీసుకురావాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్ రావు, ఏరియా కార్యదర్శి మారుపెల్లి సారయ్య, ఫిట్ కార్యదర్శి బీర రవీందర్, సహాయ కార్యదర్శి బరిగెల ప్రతాప్, నాయకులు రాజేందర్, బాణేష్, శంకర్, రాజ్ కుమార్, అన్వర్, నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

గవర్నర్ అవార్డుకు ఎంపికయ్యే అవకాశం



నవతెలంగాణ-మందమర్రి

త్రితీయ సోపాన్ టెస్టింగ్‌లో ఉత్తీర్ణులైన వారికి గవర్నర్ అవార్డుకు ఎంపికయ్యే అవకాశం ఉందని జీఎం దేవేందర్ తెలిపారు. మంగళవారం ద భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్టిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఐఎస్ఎఫ్ క్యాంపులో త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమం ఆగష్టు 27 నుండి సెప్టెంబర్ 01 వరకు సిఐఎస్ఎఫ్ బ్యారక్‌లో నిర్వహిస్తారని తెలిపారు. రామగుండం, మందమర్రి, శ్రీరాంపూర్, గోలేటి, స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొంటారు. పిల్లలలో క్రమశిక్షణ, దేశంపట్ల భక్తిశ్రద్ధలను పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. స్కౌటింగ్‌లో అడ్వాన్స్ స్కిల్స్ నేర్చుకోవడానికి క్యాంపు ఉపయోగపడుతుందని అన్నారు. టెస్టింగ్‌లో ఉత్తీర్ణులైన వారికి గవర్నర్ అవార్డుకు ఎంపికయ్యే అవకాశం ఉందని అన్నారు. టెస్టింగ్ క్యాంపులో నాలుగు ఏరియాల నుంచి 30 మంది గైడ్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, సింగరేణి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జె పురుషోత్తం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి, స్టేట్ ఆర్గనైజేషన్ కమిషనర్ ఫర్ గైడ్స్ ప్రమోదిని(హైదరాబాద్), లీడర్ ఆఫ్ ద కోర్స్ ఎన్.భరతమాత(కొత్తగూడెం), పి.సాయి నిరంజన్ స్టేట్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్, అమర జ్యోతి స్టాఫ్, భాస్కర్(డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ గోలేటి), కల్పలత (గైడ్ కెప్టెన్ మందమర్రి డీటీసీ), శక్తి కుమార్ పొదార్ లోకల్ ఆర్గనైజేషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుందారంలో ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-జైపూర్

సహాయ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరిక్షలకు విశేష స్పందన లభించింది. కుందారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో గ్రామానికి చెందిన 50 మందికి వైద్య పరిక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు అవసరమైన 12 మందికి మంథనిలో గల పటేల్ ఐ కేర్ ఆస్పత్రి ద్వార హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆస్పత్రికి తరలించనున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ట్రస్టు ద్వార ఉచిత శస్త్ర చికిత్సలతో పాటు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సహాయకులకు కూడా ఉచిత ప్రయాణం భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు మేడగోని వెంకటేష్, ఆప్టోమెట్రీస్ బుద్దర్తి సతీష్ కుమార్, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్, ట్రస్టు సభ్యులు కుడుదల రంజిత్, నార్ల విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | 28 ఆగస్టు, 2024 | www.navatelangana.com

వట్టివాగు కెనాల్‌లో మహిళ మృతదేహం లభ్యం

- కుమారుడి కోసం గాలింపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని రౌటసంఖపెల్లి గ్రామ సమీపంలోని వట్టివాగు కెనాల్‌లో అదే గ్రామ పంచాయతీ బొందగూడ గ్రామానికి చెందిన సాగ్రిబాయ్(32) మహిళ మృతదేహం లభ్యం కాగా, ఆమె కుమారుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఆసిఫాబాద్ సీఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన సాగ్రిబాయ్ కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయింది. ఇదే క్రమంలో సోమవారం మధ్యాహ్నం తన కుమారుడు అశ్విన్‌తో కలిసి కెనాల్‌పై నడుస్తుండగా ప్రమాదవశాత్తు జారీ కెనాల్‌లో పడిపోయి ఊపిరాడక చనిపోయింది. మంగళవారం మధ్యాహ్నం మృతురాలు సాగ్రిభాయి తండ్రి ఉత్తమ్, తమ్ముడు సంతోష్ కాలువ వైపు వెళ్లగా అందులో పడి ఉన్న ఆమెను చూసి పోలీసులకు సమాచారం అందించారు. అశ్విన్ కోసం గాలిస్తున్నట్లు మృతురాలి తమ్ముడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాసవి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి హైస్కూల్‌లో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబయి మురిసిపోయారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు. మొదట శ్రీకృష్ణుని విగ్రహానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇందులో పాఠశాల యాజమాన్యం రాజ్ కుమార్, మోహన్, అజయ్, సురేష్ ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

కౌట్ల(బి) మాక్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో రైతు సహకార సంఘం(మ్యాక్స్) నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా నకిరెడ్డి నర్సారెడ్డి, ఉపాధ్యక్షులుగా భోజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భూమరెడ్డి, కోశాధికారిగా లక్ష్మారెడ్డి, డైరెక్టర్స్‌గా పోతారెడ్డి, గోవింద్ రెడ్డి, రాంరెడ్డి, రాజమోహన్ రెడ్డి, సత్యపాల్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తామన్నారు.

క్రీడ నైపుణ్యాలను వెలికి తీయడానికి ఆటపోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ ఉద్యోగుల్లో క్రీడ నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం ఆట పోటీలు నిర్వహిస్తుందని డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 29న ప్రపంచ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రోజుల పాటు నిర్వహించే క్రీడ పోటీలను ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆయన ప్రారంబించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుంటు వారితో కలిసి పలు ఆటలు ఆడారు. ఈనెల 29న ప్రపంచ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో బీజీబీజీగా ఉంటే ఉద్యోగుల్లో ఉన్న క్రీడ నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం క్రీడ పోటీలు నిర్వహిస్తుందని డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. నేషనల్ ఆడే సత్త ఉన్నవారిని గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 50 సంవత్సరాలు దాటిన వారి కోసం ప్రత్యేక ఆటల పోటీలున్నాయన్నారు. గెలుపొందిన వారికి ఈనెల29న బహుమతులను అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, క్రీడాకారులు, కోచ్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి దాతల చేయూత



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన సిడాం శ్రీనివాస్ ఇటీవల పిడుగుపడి మరణించాడు. ఆయన కుటుంబానికి అదే గ్రామానికి చెందిన యువకులు దాతల సహకారంతో సేకరించిన రూ.30 వేల నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. కార్యక్రమంలో గణేష్, సాయిగౌడ్, మహేందర్‌గౌడ్, శివానీ, రమేష్, అనిల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రానికి చెందిన అనందపు రవితేజ ఇటి వల ఆత్మహత్య చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న మంగళవారం రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు సురేందర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, నాయకులు అల్లకొండ ప్రశాంత్, పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో రుణమాఫీలో ఇబ్బందులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పని చేస్తుందని, సాంకేతిక లోపాల కారణంగా రుణమాఫీలో ఇబ్బందులు వస్తున్నాయని, దీన్ని బీఆర్ఎస్ నాయకులు రాద్ధంతం చేయడం సరికాదని డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజాసేవ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలను ఖండించారు. అనవసరంగా రైతులను రెచ్చగొట్టేల బీఆర్ఎస్ నాయకులు వ్యహరిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు తనపై లేనిపోని ఆరోపణలు చేశారని, డీసీసీబీ పదవీ జోగు రామన్న ఇచ్చారని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. డీసీసీబీ చైర్మెన్‌గా బాధ్యతయూత పదవీలో ఉన్న తనపై వ్యక్తిగత ఆరోపణలు, దూషణాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో విద్య రంగంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ కోరారు. జిల్లా అధ్యక్షుడు టీకానందుతో కలిసి అదనపు కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం విష జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. బెండరలోని డిగ్రీ కళాశాలతో పాటు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. గిరిజన పాఠశాలల్లో నాసిరకం వస్తువులతో విద్యార్థులకు భోజనాలు అందిస్తున్నారని ఆరోపించారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ భవనం పూర్తయిందని వెంటనే ప్రారంభించాలన్నారు. అదనపు కలెక్టర్ సమస్యల పరిష్కారం కోసం హామీ ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- అదనపు కలెక్టర్ దాసరి వేణు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



విద్యార్థులకు నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాల తో పాటు, గిరిజన ఆశ్రమ క్రీడా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రీడా పాఠశాలలోని పలు సమస్యలు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే బాత్రూంలో నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా వర్షం కురిసినప్పుడు మైదానంలో నీరు నిలిచి క్రీడలు ఆడే పరిస్థితి లేదని తెలియజేయడంతో మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.

భవిష్యత్తులో అద్భుత ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-జైపూర్

జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ దేశంలో ఆదర్శంగా నిలవాలని డిప్యూటీ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఎస్సీసీఎల్ డైరెక్టర్ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా-నామిని) దర్శన్ కుమార్ సోలంకి అభిప్రాయపడ్డారు. మంగళవారం జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను సందర్శించిన ఆయనకు ఎస్టీపీపీ ఈడీ ఎన్‌వీ రాజశేఖర్ రావు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసిన ఆయన విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి నిర్వాహణ తీరును వివరించారు. దేశంలోని థర్మల్ విద్యుత్ ప్లాంట్లలో మెరుగైన పీఎల్ఎఫ్ సాధిస్తూ అగ్రగామిగా నిలుస్తోందని, పర్యావరణ నియమాలను పాటిస్తూ ఉత్తమమైన ఫలితాలు సాదిస్తోందని వెల్లడించారు. కర్బన ఉద్గారాలను తగ్గించడం కోసం ఎఫ్‌జీడీ(ఫ్లూ గ్యాస్ డి సల్ఫరైజేషన్) ప్లాంట్ నిర్మిస్తున్న తీరు, ఎస్టీపీపీ ఆవరణలో నిర్మించిన సోలార్ పవర్‌ప్లాంట్, ఫ్లోటింగ్ పవర్ ప్లాంట్‌ను ప్లాంట్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ జీఎం (పీసీఎస్) శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ (ఓఅండ్ఎం) జెఎన్ సింగ్, ఏజీఎం (ఎఫ్‌జీడీ) ఎంఎన్‌వీ రమణ, మేనేజర్ (ఫారెస్ట్) చంద్రమణి, ఎస్వోటూ ఈడీ ప్రభాకర్, ఎస్వోటూ జీఎం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీల వారిగా ఓటరు జాబితా పరిశీలన

నవతెలంగాణ-జైపూర్

భీమారం మండలంలోని గ్రామ పంచాయతీల వారిగా రూపొందిస్తున్న ఓటరు జాబితాను మంగళవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్ పరిశీలించారు. వచ్చే నెల 6న వార్డుల వారిగా తయారు చేసిన జాబితాను నోటీస్ బోర్డు ఉంచుతారని ఆయన తెలిపారు. ఓటర్ల అభ్యంతరాల స్వీకరణ అనంతరం వార్డుల వారిగా తుది జాబితా తయారు చేసి సెప్టెంబర్ 23న జిల్లా అధికారుల ఆమోదం కోసం నివేదికలు సమర్పించనున్నట్లు తెలిపారు.

జ్వరంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-జైపూర్

మండలంలోని వేలాల గ్రామానికి చెందిన జునుగురి రాజయ్య(45) మంగళవారం జ్వరంతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. రెండు రోజుల పాటు జ్వరంతో బాధపడుతున్న రాజయ్యను సోమవారం మంచిర్యాల పట్టణానికి తరలించగా వైద్యుల సూచన మేరకు కరీంనగర్ తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని గ్రామస్థులు పేర్కొన్నారు. తీవ్రమైన జ్వరంతో ప్లేట్ లేట్స్ పూర్తిగా పడిపోగా కరీంనగర్‌లో కెల్విన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

ఈత, తాటి చెట్లు నరికిన వ్యక్తులను గుర్తించాలి

నవతెలంగాణ-జైపూర్

కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవనోపాధికి భంగం కలిగించే విధంగా ఈత, తాటి చెట్లను నరకడం బాధాకరమని గౌడ కులస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పౌనూర్ గ్రామంలో నరికివేతకు గురైన ఈత, తాటి చెట్లను మంగళవారం గౌడ కులస్థులు సందర్శించారు. ఈత, తాటి చెట్లను నరకడంతో కళ్లు గీతను నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలు రోడ్డున పడనున్నాయని గౌడ కుల పెద్ద మేడి శంకర్ గౌడ్, వడ్లకొండ వెంటస్వామి గౌడ్, తిరుపతి గౌడ్ ఆవేధన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

ఇచ్చోడలో బంద్ విజయవంతం

నవతెలంగాణ-ఇచ్చోడ

జీఓ నెంబర్.3 కొనసాగించాలని కోరుతూ మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రంలో తుడుం దెబ్బ నాయకుల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్ పాటించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు కొడప నగేష్ మాట్లాడుతూ జీఓ నెంబర్.3 ప్రకారం ఏజెన్సీ ప్రాతంలో డీఎస్సీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టాలను తూచా తప్పకుండా అమలు చేయాలని కోరారు. ఇచ్చోడ బంద్‌కు సహకరించిన వ్యాపారాస్తులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లాలో హైడ్రా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ చెరువులను పూడ్చి కబ్జా దారులు చేసిన అక్రమ నిర్మాణాలు తొలగించి, తాగునీటి వనరులను సంరక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా చైర్మెన్ సెడ్మకి ఆనంద్ రావు తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాకు కూడా దీనిని విస్తరింపజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ పట్టణం చుట్టుపక్కల సర్వే నెం.72, 170, కేఆర్‌కే కాలనీ దగ్గర చెరువు, తంతొలి గ్రామం సర్వే నెం.41 అటవీ భూమి పక్కన ఉన్న కుంట, దుర్గ నగర్ దగ్గర భుమి, మావల సర్వే నెం. 135, చెరువు భూమి, సిమెంట్ ఫ్యాక్టరీ భూమి ఇలా వందల ఎకరాల భుమి అక్రమంగా కబ్జాలకు గురైందని తెలిపారు. బడా వ్యాపారవేత్తలు, నాయకులు విలువైన భూములు ఆక్రమించుకుని బినామిల పేర్ల మీద భూములు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ అక్రమ కబ్జాలను నియంత్రించి, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అయ్యప్ప కోనేరు ప్రతిష్టాపన

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

పట్టణంలోని ప్రసిద్ధ బెల్లూరి అయ్యప్ప స్వామీ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కోనేరు ప్రతిష్టాపణ మహోత్సవాన్ని ఈనెల 28న నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు సూర్యకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం వేకువజాము నుండే జల ప్రతిష్ట, స్వామి వారికి చక్రస్నానం తదితర పూజలను శాస్త్రోక్తంగా జరపనున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-ఉట్నూర్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితకి బెల్ రావడంతో ఉట్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు మిఠాయిలు తినిపిస్తూ మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎంపీపీ జైవంతరావు మాట్లాడుతూ కపట పూరితంగా కావాలని, కవితపై లిక్కర్ కేసులు నమోదు చేశారని అన్నారు. ఐదు నెలలు జైల్లో ఉంచి నేడు బెల్ పై విడుదల అయారని అన్నారు. సత్యం ఎప్పుడు న్యాయం వైపు నడుస్తుందని అన్నారు. నాయకులు ఒకరిపై ఒక్కరు కావాలని నిందలు వేసి, రాజకీయాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బాధిత కటుంబానికి పరామర్శ

నార్నూర్ : ఐటీడీఏ మాజీ చైర్మెన్ ముకుంద్‌రావ్ సతీమణి మెస్రం సావిత్రిబాయి సోమవారం అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ మంగళవారం గుంజాల గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ మహిళా నాయకురాలు కుమ్ర సింధు, రాజక్క, సంతోష్ గ్రామ పెద్దలు ఉన్నారు.

ఆదివాసీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసుల హక్కులు, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ అన్నారు. మంగళవారం ఏజెన్సీలో బంద్‌లో బాగంగా బస్టాండ్ ఎదుట బస్సులు బయటకు రాకుండా బైటాయించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఏజెన్సీలో ఆదివాసులకు ఉన్న చట్టాలు, హక్కులను ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ డిమాండ్ చేశారు. లంబాడీలను ఎస్టీ జాబిత నుంచి తొలంగించాలని, ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీని ఏర్పాటు చేసి జీఓ 3ను రద్దు చేయాలన్నారు. కుమురం భీం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసులకు పట్టాలివ్వాలని, ఐటీడీఏ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమలో తుడుం దెబ్బ నాయకులు వెట్టి మనోజ్, గోడం రేణుక, ఉయిక ఇందిర, రాము, మేస్రం దినేష్, ఆత్రం బూజంగ్ రావు, తోడసం ప్రకాష్, ఉయిక చందు పాల్గొన్నారు.

బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని కెరమెరి గ్రామానికి చెందిన చౌదరి రమేష్ ఇటీవల పిడుగుపడి మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ రాజ్‌కుమార్ పరామర్శించారు. కుటుంబానికి 50 కిలోల బియ్యం, పట్టువస్త్రాలు, నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు తుకారాం, నారాయణ, చందు, దిలీప్ ఉన్నారు.

ఈనెల 30న జాబ్ మేళా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 30న కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ప్రయివేట్ కంపెనీల ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అపోలో ఫార్మసీలో వివిధ విభాగాల్లో 90 పోస్టులు, బ్యాంకుల్లోని 30 రిలేషన్ షిప్ మేనేజర్లకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఆసక్తిగల ఇంటర్మీడియట్ ఆ పై అర్హత గల అభ్యర్థులు సర్టిఫికెట్లతో కళాశాలలో ఉదయం 10 గంటలకు హాజరుకావాలన్నారు. ఇతర వివరాల కోసం 9160608476, 9440514962 నెంబర్లను సంప్రదించాలన్నారు.

జిల్లా స్థాయిలో గెలుపొందిన స్లేట్ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-జన్నారం

ఆగస్టు 2న త్రిదండి చిన్న జీయర్ స్వామి నిర్వహించిన ప్రజ్ఞ వికాస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ హై స్కూల్, మంచిర్యాల లో 'సీమ సంరక్షణ దళానికి కృతజ్ఞతలు' అనే అంశంపై మంచిర్యాల జిల్లా స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని స్లేట్ హైస్కూల్ కు చెందిన మడావి సాయి అభిజ్ఞ, జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. జిల్లా స్థాయిలో గెలుపొందిన మడవి సాయి అభిజ్ఞ వచ్చేనెల సెప్టెంబర్2 న ముచింతల్‌లో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొనబోతుంది. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని మడవి సాయి అభిజ్ఞను స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజితరెడ్డి, స్లేట్ హై స్కూల్ ప్రిన్సిపల్ శిరిన్ ఖాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ధర్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గంజాయి, సైబర్ క్రైమ్‌తో జరిగే నష్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే డయాల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువధ శాలకు స్థలాన్ని కేటాయించొద్దు

నవతెలంగాణ-సారంగాపూర్

నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలోని పశువధశాలను సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామ సమీపానికి తరలించొద్దని మంగళవారం స్థల పరిశీలనకు వచ్చిన అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలోని వందల ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూమి ఉండగా, మా గ్రామ పరిధిలో కేటాయించవద్దని ఆర్డీఓ రత్న కల్యాణి, తహసీల్దార్ శ్రీదేవికి గ్రామస్తులు తెలిపారు. మీరు మొండిగా వ్యవహరిస్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తుందని వెల్లడించారు. గ్రామ సమీపంలో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కోతుల సంరక్షణ కేంద్రం, గండి రామన్న పార్క్, ఆరేల్లి మైసమ్మ మందిరం, ఎస్సీ కమ్యూనిటీకి చెందిన వారి పచ్చని పొలాలు ఉన్నాయి. వీటిని పరిగణలోకి తీసుకొని పశువధశాలను ఇక్కడికి తీసుకురావద్దని అధికారులను కోరారు.

ముధోల్ గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్‌లు

నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఖాళీలను భర్తీ చేయాటానికి ఈనెల 29న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నరసింహరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి వార్షిక పరీక్షలు మొదటి దఫాలో ఉత్తీర్ణులైన బాలురు నుంచి దరఖాస్తులు తీసుకొనున్నట్లు పేర్కొన్నారు. ఖాళీ సీట్లు కేటగిరీ వారిగా బైపీసీ గ్రూపు నందు ఎస్సీకి 03, ఎస్సీ-సీ 1, మైనార్టీ 1, ఓసీ 1, అలాగే ఎంపీసీ నందు ఎస్సీ-సీ 1, బీసీ 2, మైనార్టీ 1, ఓసీ-1 ఖాళీ సీట్ల భర్తీ కోరకు అడ్మిషన్ కోసం విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్థానిక ముధోల్ గురుకుల కళాశాలలో హాజరు కావాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు. మీగితా వివరాలకు సెల్ నెంబర్ 9848451133 సంప్రదించాలని కోరారు.

పొలం బాటలో విద్యుత్‌శాఖాధికారులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

విద్యుత్‌శాఖాధికారులు పొలం బాట పట్టారు. మంగళవారం మండలంలోని లాండసాంగి గ్రామంలో పొలంబాటలో బాగంగా రైతుల పంటక్షేత్రాలను వెళ్లి అవగాహన కల్పించామని విద్యుత్ శాఖ డీఈ ఆపరేషన్ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో స్టార్టర్‌ను ముట్టవద్దన్నారు. వైర్లు కింద పడిపోతే వాటిని కూడా ముట్టవద్దని వెంటనే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. వ్యవసాయ మోటార్లను వర్షాకాల సమయంలో ముట్టకూడదన్నారు. వ్యవసాయం మోటార్లకు కెపాసిటర్లును వాడాలన్నారు. వర్షాకాల సమయంలో ఫీజులు, విద్యుత్ మోటర్లు, వైర్లు పడినట్లయితే విద్యుత్ అధికారులను, సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ శ్రీనివాస్, ఏఈ తిరుపతిరెడ్డి, లైన్ ఇన్స్‌పెక్టర్, లైన్‌మెన్ వెంకటేష్, అసిస్టెంట్ లైన్‌మెన్ శశికాంత్, రైతులు పాల్గొన్నారు.